RBL BANK
apno ka bank

# కార్డ్ మెంబర్ ఒప్పందపత్రము

అప్‌డేట్ చేయబడిన కార్డ్ మెంబర్ ఒప్పందపత్రము కొరకు దయచేసి www.rblbank.com సందర్శించండి

# కార్డ్ మెంబర్ ఒప్పందపత్రము

ఈ ఒప్పందము ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ మరియు కార్డ్ మెంబర్ మధ్య ఉంటుంది.

**1. నిర్వచనము**

1.1 దరఖాస్తుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ యొక్క జారీ కొరకు ఉద్దేశించిన వ్యక్తి అయి ఉంటారు.

1.2 "ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్" లేదా "క్రెడిట్ కార్డ్" లేదా "కార్డ్" లేదా "కార్డ్ నంబర్" అనగా, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ చే జారీ చేయబడిన సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ తో సహా చెల్లుబాటయ్యే క్రెడిట్ కార్డ్ అని అర్థం (అది ముందస్తుగా-పేర్కొనబడిన క్రెడిట్ పరిమితితో కార్డ్ మెంబర్ కార్డు ఖాతాను ఉపయోగించడానికి అర్హత కల్పిస్తుంది.

1.3 "అదనపు క్రెడిట్ కార్డ్" లేదా "ఆడ్-ఆన్ క్రెడిట్ కార్డ్" అనగా, ప్రాథమిక కార్డ్ మెంబర్ అభ్యర్థనపై అదనపు కార్డ్ మెంబర్ కి జారీ చేయబడిన ఒక క్రెడిట్ కార్డ్ అని అర్థం.

1.4 "అదనపు కార్డ్‌మెంబర్" అనగా భారతదేశంలో నివసించే వ్యక్తి మరియు ప్రాథమిక కార్డ్‌మెంబర్ యొక్క తక్షణ కుటుంబంలో సభ్యుడు, అనగా ప్రాథమిక కార్డ్ సభ్యుని అభ్యర్థన మేరకు అదనపు క్రెడిట్ కార్డ్ జారీ చేయబడే జీవిత భాగస్వామి, సోదరులు, సోదరీమణులు, తల్లిదండ్రులు మరియు పిల్లలు మరియు 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారుగా ఉంటారు, మరియు దాని ఛార్జీలు ప్రాథమిక కార్డ్ మెంబర్ కార్డు ఖాతాకు విధించబడునవిగా ఉంటాయి.

1.5 "బ్యాంక్, మేము, మాకు, మా" లేదా అటువంటి సర్వనామాలు అంటే, ఆయా ఉదంతాన్ని బట్టి ఆర్‌బిఎల్ బ్యాంక్, దాని వారసులు, అసైనీలు, పరిపాలకులు, లిక్విడేటర్లు, నామినీలు మొ.వారని అర్థం.

1.6 "బిల్లింగ్ విడత" అనగా, వరుసగా రెండు బిల్లింగ్ స్టేట్‌మెంట్ల ఉత్పన్నం మధ్యన ఉండే కాలవ్యవధి అని అర్థము.

1.7 "కార్డ్‌మెంబర్", ప్రాథమిక కార్డ్‌మెంబర్", "మెంబర్", "కస్టమర్", మీరు, మీ యొక్క, అతని, అతను, అతని యొక్క లేదా ఇదేవిధమైన సర్వనామాలు అనగా, ఎవరి పేరు మీద కార్డ్ జారీ చేయబడిందో మరియు కార్డ్ ఖాతా నిర్వహించబడుతుందో ఆ వ్యక్తి అని అర్థం.

1.8 "కార్డ్ ఖాతా" లేదా "ఖాతా" అనగా, ప్రాథమిక కార్డ్‌మెంబర్ పేరుతో ఈ నిబంధనలు మరియు షరతుల క్రింద బ్యాంకుచే నిర్వహించబడే ఖాతా అని అర్థం వస్తుంది.

1.9 "కార్డ్ నంబర్" అనగా, మీ కార్డు యొక్క ముఖభాగంపై చెక్కబడి ఉన్న విశిష్టమైన 16 అంకెలు అని అర్థం(అదనపు క్రెడిట్ కార్డు ఏదైనా ఉంటే ఆ కార్డు నంబర్‌ను కూడా చేరి ఉంటుంది).

1.10 "సహ-బ్రాండెడ్ కార్డ్ కార్డ్" అనగా, వాణిజ్య/వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న ప్రతిపత్తి సంస్థ యొక్క అంతర్-వ్యవహారముతో పాటు దానికి మాత్రమే పరిమితం కాకుండా ఏదైనా ఇతర ప్రతిపత్తి సంస్థతో అనుబంధంగా బ్యాంకుచే జారీ చేయబడిన క్రెడిట్ కార్డు అని అర్థం.

1.11 "క్రెడిట్ పరిమితి" అనగా, ఏ సమయంలోనైనా బ్యాంక్‌తో ఉన్న కార్డ్ ఖాతాలన్నింటి వ్యాప్తంగా పొందగలిగే గరిష్ట క్రెడిట్ అయి ఉంటుంది.

1.12 "ఛార్జీలు" అనగా, కార్డ్ మెంబర్ ఛార్జ్ స్లిప్/ఫారమ్ యొక్క రికార్డ్‌పై సంతకం చేసినా చేయకపోయినా, ఈ ఒప్పందం క్రింద కార్డ్ ఖాతాకు చేయబడిన లేదా వసూలు చేయబడిన లావాదేవీలు అని అర్థం. ఇందులో వస్తువులు/సేవల యొక్క కొనుగోలు, నగదు అడ్వాన్సులు, కార్డు లేదా కార్డు నంబరును ఉపయోగించి ఖాతా నుండి చేయబడిన డ్రాఫ్టులు, వార్షిక రుసుములు, ఫైనాన్స్ ఛార్జీలు, పరిమితి దాటిన రుసుము, ఆలస్యపు చెల్లింపు రుసుము, లావాదేవీ ఛార్జీలు చేరి ఉంటాయి, అయితే వీటికే పరిమితం కాకుండా సేవా ఛార్జీలు, వస్తువులు మరియు సేవల పన్ను మరియు కార్డ్‌మెంబర్ చెల్లించడానికి అంగీకరించిన లేదా ఈ ఒప్పందం క్రింద బ్యాంకుకు చెల్లించాల్సిన బాధ్యత కలిగి యున్న ఏవైనా ఇతర రుసుములు/ ఛార్జీలు/మొత్తాలు మొదలైనవి చేరి ఉంటాయి.

1.13 "నగదు ఉపసంహరణ పరిమితి" అనగా, బ్యాంకుతో ఉన్న కార్డ్ ఖాతాలన్నింటి వ్యాప్తంగా కొనుగోలు-యేతర లావాదేవీ కోసం కార్డ్‌మెంబర్ అనుమతించబడే నగదు మొత్తం లేదా దానికి సమానమైన నగదు మొత్తం అని అర్థం వస్తుంది.

1.14 "CVC2" అనగా, కార్డ్ మెంబర్ క్రెడిట్ కార్డ్ వెనుక వైపున సంతకం ప్యానెల్ పైన (మాగ్నెటిక్ స్ట్రిప్ క్రింద) ఉన్న సంఖ్య యొక్క చివరి మూడు (3) అంకెలు అని అర్థం వస్తుంది. CVC2 అనేది ఒక భద్రతా ఫీచర్, దీనిని ఇంటర్నెట్ లావాదేవీల కోసం గుర్తింపు ప్రయోజనాల కొరకు లేదా ఫోన్ మీద కార్డ్‌మెంబర్ గుర్తింపు కోసం ఉపయోగించవలసి ఉంటుంది.

1.15 "ఎలక్ట్రానిక్ టెర్మినల్" అనగా, ఏదైనా బ్రాంచ్ టెల్లర్ టెర్మినల్, ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్లు (ఎటిఎం), పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్స్, ఇడిసి (ఎలక్ట్రానిక్ డేటా క్యాప్చర్ మెషిన్) లేదా క్రెడిట్ కార్డు మరియు /లేదా పిన్ (వ్యక్తిగత గుర్తింపు సంఖ్య) ఉపయోగించగలిగిన ఏదైనా ఇతర పరికరం మరియు ఈ నిబంధనలు మరియు షరతుల్లో వివరించబడిన విధంగా బ్యాంక్ ద్వారా అధీకృతం చేయబడినది అని అర్థం వస్తుంది.

1.16 "ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్ (డెబిట్ క్లియరింగ్ లేదా ఇసిఎస్)" అనగా, భారతీయ రిజర్వ్ బ్యాంకుచే తెలియజేయబడిన డెబిట్ క్లియరింగ్ సేవ, ఇందులో పాల్గొనడం అనేది కార్డ్ ఖాతాలో నిల్వ బకాయిలను చెల్లించడానికి వీలుగా కార్డ్‌మెంబర్ ద్వారా లిఖితపూర్వకంగా సమ్మతి ఇవ్వబడింది.

1.17 "ఫైనాన్స్ ఛార్జీలు" అనగా, ఈ నిబంధనలు మరియు షరతులలో ఇవ్వబడిన విధంగా కార్డు ఖాతాలో మొత్తం నిల్వబకాయి మొత్తంపై వసూలు చేయబడే వడ్డీ అని అర్థం వస్తుంది మరియు దానిని చేరి ఉంటుంది అని అర్థం.

1.18 "మర్చంట్ వ్యవస్థాపన" అనగా, ఏదైనా కంపెనీ, కార్పొరేషన్, వ్యవస్థాపన, సంస్థ, అసోసియేషన్, వ్యక్తి లేదా నెట్‌వర్క్ భాగస్వామిగా (మాస్టర్ కార్డ్/వీసా/రూపే) హోదా పొందిన ఏదైనా అట్టి ప్రతిపత్తి సంస్థ మరియు/లేదా కార్డ్‌మెంబర్ తన కార్డును లేదా కార్డ్ నంబరును ఉపయోగించి వస్తువులు, సేవలు లేదా నగదు అడ్వాన్సులు పొందడానికి ఒక ఏర్పాటు చేయబడి ఉన్న ఏదైనా అటువంటి సంస్థ అని అర్థం వస్తుంది. వ్యవస్థాపనలో ఇతర వాటితో పాటు, స్టోరులు, దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లు, విమానయాన సంస్థలు, ఎటిఎం లు మరియు మెయిల్ ఆర్డర్ ప్రకటనదారులు (చిల్లర వ్యాపారులు గానీ, పంపిణీదారులు లేదా తయారీదారులు)తో సహా నగదు అడ్వాన్సు పాయింట్లు చేరి ఉంటాయి.

1.19 "కనీస మొత్తం బకాయి" అనగా, కార్డు ఖాతాలోని మొత్తం నిల్వ బకాయి బ్యాలెన్స్‌లో బ్యాంక్ ఎప్పటికప్పుడు నిర్ణయించబడే అటువంటి శాతం అని అర్థం, దానిని ఒక కార్డ్ మెంబర్ బిల్లింగ్ విడతలోని ప్రతి సందర్భంలోనూ చెల్లించాల్సి ఉంటుంది మరియు తదుపరి బిల్లింగ్ విడతలో చెల్లింపు కోసం నిల్వ మొత్తాన్ని ముందుకు తీసుకువెళ్ళవలసి ఉంటుందని అర్థం వస్తుంది. ఇందులోని ప్రయోజనం కోసం, కార్డ్ మెంబర్ ప్రతి బిల్లింగ్ విడతకూ చెల్లించాల్సిన కనీస మొత్తంగా సూచించబడిన మొత్తాన్ని తప్పనిసరిగా చెల్లించాలని స్పష్టం చేయబడింది మరియు ముందుకు తీసుకువెళ్ళబడిన బ్యాలెన్స్ మొత్తానికి ఫైనాన్స్ ఛార్జీలు పడతాయి మరియు వాటిని కార్డ్ మెంబర్ చెల్లించాల్సి ఉంటుంది. కార్డ్ మెంబర్ చే గడువు తేదీన ఎటువంటి చెల్లింపు లేనిచో, లేదా బాకీ ఉన్న కనీస మొత్తము కంటే తక్కువ మొత్తము ("ఎంఎడి") ను చెల్లించినచో ఆలస్యపు చెల్లింపు రుసుము ("ఎల్‌పిఎఫ్") వర్తిస్తుంది.

1.20 "కొనుగోలు(లు)" అనగా, కార్డును ఉపయోగించి కార్డ్‌మెంబర్ కొనుగోలు చేసిన వస్తువులు మరియు సేవలు అని అర్థం మరియు వాటిని ఇమిడి ఉంటుంది.

1.21 "కొనుగోలు చేసిన తేదీ" అనగా, కార్డు ఖాతాలో లావాదేవీ పోస్టు చేయబడిన తేదీ మరియు కస్టమరుచే వాస్తవంగా లావాదేవీ చేయబడిన తేదీ కాదు. అన్ని ఛార్జీలు మరియు రివార్డులు పోస్టు చేయబడిన తేదీ పైన లెక్కించబడతాయి.

1.22 "చెల్లింపు గడువు తేదీ" అనగా, కార్డ్‌మెంబర్ బ్యాంకుకు చెల్లించాల్సి ఉన్న తేదీ లేదా అంతకు ముందు తేదీ అని అర్థం.

1.23 "మొత్తం నిల్వబకాయి సొమ్ము" లేదా "మొత్తం బకాయి పడిన మొత్తము" అనగా, బ్యాంకుకు బకాయి పడి ఉన్న కార్డు ఖాతాలోని మొత్తం నిల్వ బకాయి అని అర్థం, ఇందులో ఛార్జీలు, ఫీజులు మరియు బిల్లింగ్ విడతలో ఎప్పటికప్పుడు బ్యాంకుచే వసూలు చేయబడే ఏవైనా ఇతర మొత్తాలతో సహా వాటికే పరిమితం కాకుండా చెల్లించాల్సిన మొత్తం చేరి ఉంటుందని అర్థం. ఇందులో సూచించబడిన ఉద్దేశ్యం కోసం, బిల్లింగ్ విడతకు సంబంధించిన ప్రతి సందర్భంలోనూ కార్డ్‌మెంబర్ మొత్తం బకాయిలను చెల్లించాల్సిన బాధ్యత ఉంటుందని స్పష్టం చేయబడింది, అయినప్పటికీ, సదరు కార్డ్‌మెంబర్, మొత్తం నిల్వబకాయిల కంటే తక్కువ మొత్తాన్ని చెల్లించడానికి ఎంచుకోవచ్చు, కానీ అది ప్రతి బిల్లింగ్ విడతకూ చెల్లించితీరాల్సిన కనీస మొత్తం కంటే తక్కువ అయి ఉండకూడదు అని అర్థం.

1.24 "తాత్కాలిక క్రెడిట్ పరిమితి" పెంపుదల అనగా, ఒక నిర్దిష్ట ఉద్దేశ్యం కోసం కార్డ్‌మెంబర్ అభ్యర్థించిన క్రెడిట్ పరిమితిని పెంపుదల చేయడం అని అర్థం వస్తుంది.

1.25 "చెల్లుబాటు అయ్యే కార్డ్" అనగా, బ్యాంకుచే జారీ చేయబడిన, మరియు గడువు ముగియని, పోగొట్టుకోని లేదా బ్యాంకుచే లేదా కార్డ్‌మెంబర్ చే రద్దు చేయబడని క్రెడిట్ కార్డు అనే అర్థం వస్తుంది.

1.26 "వన్ టైమ్ పాస్‌వర్డ్ ("ఓటిపి")" అనగా, బ్యాంకుచే ఉత్పన్నం చేయబడిన మరియు సంక్షిప్త సందేశ సేవ (SMS) ద్వారా ప్రతిసారీ అందజేయబడే ఒక్క-సమయపు పాస్‌వర్డ్ అనే అర్థం వస్తుంది.

1.27 "EMV PIN" ("EMV") అనగా, బ్యాంకుచే జారీ చేయబడిన క్రెడిట్ కార్డుపై చేపట్టబడే లావాదేవీల కొరకు జారీ చేయబడే వ్యక్తిగత గుర్తింపు సంఖ్య అనే అర్థం వస్తుంది.

## 2. ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్

2.1 ఇందులో కలిగియున్న మరియు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) సూచనలు లేదా ఏవైనా చట్టబద్ధమైన సంస్థల సూచనల ప్రకారం లేదా ఎప్పటికప్పుడు బ్యాంక్ విధానములో మార్పు కారణంగా బ్యాంకుచే సవరించబడిన నిబంధనలు మరియు షరతులతో సమ్మతి వహించడానికి కార్డ్‌మెంబర్ అంగీకరించాల్సి ఉంటుంది. చెల్లుబాటు అయ్యే కార్డును వెనుకవైపున సక్రమంగా సంతకం చేసి, కార్డ్‌మెంబర్ చే మర్చంట్ వ్యవస్థాపనకు సమర్పించినప్పుడు మాత్రమే కార్డును స్వీకరించినట్లు అవుతుందని స్పష్టం చేయబడింది. CVC2 ని మోసపూరిత లావాదేవీల కోసం దుర్వినియోగం చేయబడే అవకాశం ఉన్నందువల్ల, CVC2 సంఖ్యను ఎవరైనా గుర్తించబడని వ్యక్తుల సమూహాలు లేదా ఇంటర్నెట్ చిరునామాతో సహా ఎవరైనా తృతీయ పక్షానికి వెల్లడి చేస్తున్నప్పుడు కార్డ్ మెంబర్లు తప్పనిసరిగా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది.

2.2 కార్డు బ్యాంక్ యొక్క ఆస్తి అయి ఉంటుంది మరియు కోరినప్పుడు వెంటనే దానిని బ్యాంక్ ముందు ఉంచాలి లేదా బ్యాంకుకు తిరిగి ఇచ్చివేయాలి.

2.3 కార్డు బదిలీ చేయబడేది కాదు మరియు కార్డ్ మెంబర్ దానిని అన్ని వేళల్లోనూ తన స్వీయ నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా అది దుర్వినియోగం కాకుండా కాపాడుకోవాల్సి ఉంటుంది.

(i) భారతదేశం వెలుపలి విదేశీ కరెన్సీలలో క్రెడిట్ కార్డు యొక్క వాడకం భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు సంబంధించిన విదేశీమారక ద్రవ్య నిర్వహణ చట్టము (ఫెమా), 1999 కి లోబడి ఉంటుంది. లాటరీ టిక్కెట్లు వంటి నిషేధిత వస్తువులను కొనడానికి, నిషేధిత లేదా నిర్దిష్టంగా పేర్కొనబడిన మ్యాగజైన్‌లను కొనడానికి, స్వీప్‌స్టేక్‌లలో పాల్గొనడానికి మరియు కాల్-బ్యాక్ సేవలకు చెల్లింపు చేయడానికి కార్డును ఉపయోగించకూడదు.

(ii) నేపాల్ లేదా భూటాన్ యందు విదేశీ కరెన్సీలో చెల్లింపులు చేయడానికి కార్డ్‌మెంబర్ కార్డును ఉపయోగించకూడదు.

కార్డుపై ఆన్‌లైన్ విదేశీమారక ద్రవ్య ట్రేడింగ్ లేదా సంబంధిత ఊహాత్మక చర్యతో సహా వీటికే పరిమితం కాకుండా, విదేశీమారక ద్రవ్య నిబంధనలతో కార్డ్‌మెంబర్ గనక సమ్మతి వహించని పక్షంలో, కార్డ్‌మెంబర్ విదేశీమారక ద్రవ్య నిర్వహణ చట్టము, 1999 మరియు అందులో రూపొందించబడిన నియమ నిబంధనల క్రింద చర్యకు బాధ్యులుగా ఉంటారు. బ్యాంక్ లేదా RBI యొక్క ఉదంతములో కార్డ్ మెంబర్ అంతర్జాతీయంగా చెల్లుబాటు అయ్యే క్రెడిట్/ఛార్జ్ కార్డును కలిగి ఉండకుండా డిబార్ చేయబడవచ్చు.

2.4 ప్రాథమిక కార్డ్ మెంబర్ మరియు/లేదా అదనపు కార్డ్ మెంబర్ (లు) ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క స్వంత విచక్షణ మేరకు కాలానుగుణంగా ఎప్పటికప్పుడు సవరించబడే విధంగా, బ్యాంక్ యొక్క కార్డ్‌మెంబర్ ఒప్పందం యొక్క నిబంధనలు మరియు షరతులను అంగీకరించినట్లు భావించబడతారు, కార్డు స్వీకారమును అంగీకరించిన మీదట మరియు/లేదా కార్డు వెనుక భాగంలో సంతకం చేయడం ద్వారా మరియు/లేదా కార్డుపై ఛార్జీ విధించబడటం ద్వారా.

2.5 ఎలక్ట్రానిక్/ఇంటర్నెట్ ట్రేడింగ్ పోర్టల్స్ ద్వారా విదేశీ ఫారెక్స్ ట్రేడింగ్ దిశగా ప్రత్యక్షంగా/పరోక్షంగా చెల్లింపులు చేయడానికి క్రెడిట్ కార్డును ఉపయోగించకూడదు. నిబంధనాయుత మార్గదర్శకాల ప్రకారం ఇది నిషేధించబడింది

## 3. జారీ చేయడం మరియు నష్టబాధ్యత

3.1 ఎప్పటికప్పుడు వర్తించే బ్యాంకు యొక్క క్రెడిట్ కార్డు జారీ విధానంలో సూచించబడిన విధంగా బ్యాంక్ యొక్క క్రెడిట్ కార్డు ఉత్పాదన జారీ కొరకు అర్హత కలిగి ఉండి, కార్డుపై ఆసక్తిని వ్యక్తపరచేటటువంటి దరఖాస్తుదారులకు/బ్యాంకు ఖాతాదారులకు/సాధారణ ప్రజలకు బ్యాంకు క్రెడిట్ కార్డులను జారీ చేస్తుంది. అందుకు అదనంగా, బ్యాంక్ తన స్వంత మరియు ప్రత్యేకమైన విచక్షణ మేరకు ఎవరైనా కార్డ్ మెంబర్ కు మంజూరు చేయబడే క్రెడిట్ పరిమితి మరియు/లేదా నగదు ఉపసంహారణ పరిమితిని నిర్ణయిస్తుంది. క్రెడిట్ పరిమితి మరియు/లేదా నగదు ఉపసంహారణ పరిమితులు క్రెడిట్ కార్డును అందజేసే సమయంలో మరియు కాలానుగత స్టేట్మెంట్ ఇచ్చే సమయంతో సహా, వీటికే పరిమితం కాకుండా వివిధ సందర్భాల్లో కార్డ్మెంబర్ కి తెలియజేయబడతాయి. కాలానుగత స్టేట్మెంట్ ఉత్పన్నం చేసే సమయంలో అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితి మరియు/లేదా నగదు ఉపసంహారణ పరిమితులు స్టేట్మెంట్లో భాగంగా అందించబడతాయి మరియు బ్యాంక్ తన విచక్షణ మేరకు కార్డ్ మెంబర్ ఖాతాను కాలానుగతంగా సమీక్షించవచ్చు మరియు అంతర్గత ప్రాతిపదికల ఆధారంగా పైన చెప్పబడిన పరిమితి(ల)ని సవరించవచ్చు. తమకు సంబంధించిన క్రెడిట్ పరిమితిని మరియు/లేదా నగదు ఉపసంహారణ పరిమితిని పెంచాలని/మార్పు చేయాలని కోరుకునే కార్డ్ మెంబర్లు, బ్యాంకుచే కోరబడిన అన్ని అవసరమైన పత్రాలతో పాటు బ్యాంకుకు ఒక అభ్యర్థనను వ్రాసుకోవడం ద్వారా అలా చేయవచ్చు. బ్యాంక్, తన స్వంత విచక్షణ మేరకు మరియు అందించబడినట్టి కొత్త డాక్యుమెంట్ల ఆధారంగా, సదరు కార్డ్ మెంబర్ క్రెడిట్ పరిమితి మరియు/లేదా నగదు ఉపసంహారణ పరిమితులను మార్చడానికి ఎంచుకోవచ్చు.

3.2 ఈ నిబంధనలు మరియు షరతుల పట్ల, క్రెడిట్ కార్డ్ మరియు దాని వాడకం యొక్క అంగీకారం/స్వైప్ పైన కార్డ్మెంబర్ కట్టుబడి ఉండవలసి ఉంటుంది.

3.3 యాడ్-ఆన్ క్రెడిట్ కార్డుల జారీ కొరకు అభ్యర్థనలు/దరఖాస్తులతో సహా క్రెడిట్ కార్డుపై ఆసక్తిని కనబరచే దరఖాస్తుదారులు/బ్యాంకు యొక్క కస్టమర్లు/సాధారణ ప్రజానీకమునకు క్రెడిట్ కార్డును జారీ చేయడానికి బ్యాంక్ నుండి ఇవ్వబడే ఎటువంటి మెటీరియల్స్ ని (మార్కెటింగ్ మెటీరియల్స్ తో సహా) ఒక ఆఫర్/వాగ్దానముగా భావించకూడదు.

3.4 Iబ్యాంకుచే ఒక యాడ్-ఆన్ క్రెడిట్ కార్డ్ జారీ చేయబడిన సందర్భంలో, ప్రైమరీ మరియు యాడ్-ఆన్ కార్డ్మెంబర్ చే చేయబడే లావాదేవీల విషయంలో బ్యాంకుకు చెల్లించాల్సిన సంపూర్ణ మొత్తానికి ప్రాథమిక కార్డ్మెంబర్ ప్రత్యేకించి మరియు ఎల్లప్పుడూ బాధ్యత వహిస్తారు.

3.5 బ్యాంకుకు తన స్వంత విచక్షణ మేరకు లేదా అందుకు వర్తించే చట్టం ద్వారా నిర్దేశించబడినట్లుగా, క్రెడిట్ కార్డుపై ఆసక్తిని కనబరచే దరఖాస్తుదారులు/బ్యాంక్ యొక్క కస్టమర్లు మరియు సాధారణ ప్రజానీకం బ్యాంకుకు అవసరమైనట్టి పత్రాలను సమర్పించవలసి ఉంటుంది.

## 4. కార్డు చెల్లుబాటు, గడువు తీరిపోవడం మరియు నవీకరణ

4.1 బ్యాంకుచే త్వరగానే రద్దు చేయబడితే తప్ప, కార్డు యొక్క పైభాగం మీద కనబరచబడియున్న సంవత్సరం యొక్క క్యాలెండర్ నెల చివరి రోజు వరకూ కార్డు చెల్లుబాటులో ఉంటుంది. ఒకవేళ కార్డ్ మెంబర్ గనక చెల్లుబాటు వ్యవధికి ఆవల కార్డును ఉపయోగించినట్లయితే, అందువల్ల ఉత్పన్నమయ్యే ఏవైనా పరిణామాలకు బ్యాంక్ ఏది ఏమైనా ఏ విధంగానూ బాధ్యత వహించదు.

4.2 గడువు ముగిసిన లేదా ముందస్తుగా రద్దు చేయబడిన మీదట, బ్యాంక్ యొక్క స్వంత విచక్షణ మేరకు కార్డు నవీకరించబడవచ్చు లేదా పునరుద్ధరించబడవచ్చు. గడువు ముగిసిన మీదట, కార్డును మాగ్నెటిక్ స్ట్రిప్ పైన సగానికి కత్తిరించి నాశనం చేయాలి. అలాగే, దయచేసి చిప్ను రెండు ముక్కలుగా కత్తిరించి, క్రెడిట్ కార్డుపై ఉన్న చిప్ను (ఏదైనా ఉంటే) నాశనం చేయండి.

4.3 కార్డ్మెంబర్ ఒప్పందమును లేదా ఇందులోని ఇతరత్రా విషయాన్ని ఉల్లంఘించినట్లయితే తప్ప, బ్యాంక్ తనంతట తానుగా కార్డు చెల్లుబాటును పునరుద్ధరిస్తుంది మరియు ప్రస్తుతం ఉపయోగిస్తున్న కార్డు గడువు ముగిసేలోపు కార్డ్మెంబర్కి కొత్త కార్డును పంపిస్తుంది. ఒకవేళ నవీకరించబడిన కార్డు అందని పక్షంలో, కార్డ్మెంబర్ బ్యాంక్ యొక్క నియమిత కస్టమర్ సర్వీస్ సెంటరును సంప్రదించవచ్చు లేదా ఎప్పటికప్పుడు కార్డ్మెంబర్కి తెలియజేయబడే చిరునామాపై బ్యాంకుకు వ్రాయవచ్చు.

4.4 కార్డ్మెంబర్ గనక వారు కార్డును పునరుద్ధరించకూడదనుకుంటే, ప్రస్తుతం ఉపయోగిస్తున్న కార్డ్ గడువు ముగియడానికి కనీసం 30 రోజుల ముందుగా ఆ విషయాన్ని బ్యాంకుకు తెలియజేయాలి. కార్డ్మెంబర్ నుండి కార్డు రద్దు చేసుకునే సమాచారం లేనట్లయితే, వార్షిక రుసుము (దరఖాస్తు చేసిన సమయంలో వర్తించిన విధంగా) కార్డ్మెంబర్ కార్డ్ ఖాతాకు విధించబడుతుంది మరియు అది వెనక్కి తిరిగి చెల్లించబడదు.

4.5 క్రెడిట్ కార్డుల నవీకరణ అభ్యర్థనల కొరకు పాన్ వివరాలను పొందుపరచడమనేది తప్పనిసరి. ఒకవేళ గడువు ముగిసేలోపు మీ పాన్ వివరాలు మా వద్ద అప్డేట్ చేయబడకపోతే, అది నవీకరణ చేయబడదు. కార్డు గడువు తీరిపోయిన 90 రోజులలోపున పాన్ అందకపోతే, అటువంటి కార్డులు శాశ్వతంగా మూసివేయబడతాయి.

## 5. అదనపు కార్డు

5.1 ఒక కార్డు ఖాతా అనేకమైన అదనపు కార్డులను కలిగి ఉండవచ్చు, ఆ సంఖ్య బ్యాంక్ యొక్క స్వంత విచక్షణ మేరకు నిర్ణయించబడుతుంది. అదనపు కార్డ్మెంబర్ తప్పనిసరిగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న భారతీయ నివాసి అయి ఉండాలి మరియు ప్రాథమిక కార్డ్మెంబర్తో తల్లి/తండ్రి, జీవిత భాగస్వామి, బిడ్డ లేదా తోబుట్టువు (సోదరుడు లేదా సోదరి) సంబంధం కలిగి ఉండాలి.

5.2 కార్డ్మెంబర్ అభ్యర్థన/అధీకరణను అందుకున్న తర్వాత, బ్యాంక్ తన సంపూర్ణ విచక్షణ మేరకు అదనపు కార్డ్మెంబర్కి అదనపు కార్డును జారీ చేయవచ్చు.

5.3 అదనపు కార్డుపై జరిగే అన్ని లావాదేవీలు మరియు ఛార్జీలకు కార్డ్మెంబర్ పూర్తిగా బాధ్యులుగా ఉంటారు మరియు నష్టబాధ్యత వహిస్తారు, అవి చెల్లింపు కోసం వారి ఖాతా స్టేట్మెంట్లో చేర్చబడతాయి. నెలవారీ ఖాతా స్టేట్మెంట్ వారికి మాత్రమే పంపించబడినప్పటికీ, అదనపు కార్డ్ మెంబర్తో పాటు కార్డ్మెంబర్ కూడా అన్ని ఛార్జీల కోసం బ్యాంకుకు ఉమ్మడిగా మరియు అనేకంగా కూడా బాధ్యత వహిస్తారు. ఈ నిబంధనలు మరియు షరతులకు అదనపు కార్డ్మెంబర్ కూడా కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

5.4 కార్డ్ మెంబర్ బ్యాంకును అభ్యర్థించడం ద్వారా మరియు అదనపు కార్డును సగానికి కత్తిరించి బ్యాంకుకు తిరిగి పంపించడం ద్వారా అదనపు కార్డు సదుపాయాన్ని ఉపసంహరించుకోవచ్చు. దానిని అందుకున్న మీదట, బ్యాంకు అదనపు కార్డును రద్దు చేస్తుంది. బ్యాంకుచే రద్దు చేయబడిన అదనపు కార్డు అందుకోబడటానికి ముందు అదనపు కార్డ్‌పై జరిగిన అన్ని లావాదేవీలు అయితే బిల్ చేయబడనివి చెల్లుబాటు అవుతాయి మరియు కార్డ్‌మెంబర్ అందుకు కట్టుబడి ఉండాలి.

5.5 ఏ కారణం చేతనైనా ప్రాథమిక కార్డు ఖాతా రద్దు చేయబడితే, అదనపు కార్డు సదుపాయము మరియు అధికారాలు వాటంతట అవే ఉపసంహరించుకోబడతాయి.

## 6. కార్డు యొక్క వాడకము

6.1 క్రెడిట్ కార్డును అందుకున్న మీదట, మీరు వెంటనే క్రెడిట్ కార్డు వెనుకవైపున గల సంతకం ప్యానెల్‌పై సంతకం చేయాలి.

6.2 కార్డును స్వంతముగా వ్యక్తిగతంగా లేదా అధికారికంగా వస్తువులు మరియు/లేదా సేవల కొనుగోలు కోసం మాత్రమే ఉపయోగించవచ్చు.

6.3 ఛార్జీ జరిగే సమయంలో కార్డ్‌మెంబర్ తప్పనిసరిగా ఛార్జ్ స్లిప్, క్యాష్ అడ్వాన్స్ స్లిప్ లేదా మెయిల్ ఆర్డర్ కూపన్ పైన సంతకం చేయాలి మరియు/లేదా సేకరించుకోవాలి. ఛార్జ్ స్లిప్ పైన సంతకం చేయడంలో విఫలం కావడమనేది చార్జీలను చెల్లించే బాధ్యత నుండి కార్డ్‌మెంబర్‌ని విడుదల చేయదు. కార్డ్‌మెంబర్ కనీసం ఆరు నెలల పాటు తప్పనిసరిగా తమ ఛార్జ్ స్లిప్‌ల కాపీని నిలిపి ఉంచుకోవాలి. మీ అభ్యర్థన అందిన మీదట, బ్యాంక్, తన సంపూర్ణ విచక్షణ మేరకు, ప్రస్తుతమున్న ధరతో అదనపు ఛార్జీ చెల్లింపునకు లోబడి ఛార్జ్ స్లిప్‌ల కాపీలను అందించవచ్చు.

6.4 బ్యాంక్, ఏ సమయంలోనైనా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా లేదా ఎటువంటి కారణం పేర్కొనకుండానే మర్చంట్ వ్యవస్థాపనలో ఛార్జీ కొరకు అధీకరణను నిరాకరించవచ్చు మరియు/లేదా కార్డ్‌మెంబర్ కార్డును ఉపయోగించగల సామర్థ్యాన్ని పరిమితం చేయవచ్చు లేదా విభేధించవచ్చు మరియు/లేదా కార్డును ఎత్తివేయవచ్చు లేదా రద్దు చేయవచ్చు. ఒకవేళ క్రెడిట్ లేదా వ్యాపార రిస్క్ యొక్క సరియైన నిర్వహణ కోసం అలా చేయడం అవసరమని సహేతుకంగా విశ్వసిస్తే, లేదా కార్డు లేదా కార్డు ఖాతా దుర్వినియోగం అవుతున్నట్లయితే లేదా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంటే, బ్యాంక్ ఒక ఎటిఎం, మర్చంట్ వ్యవస్థాపన ద్వారా లేదా తనకు తానుగా క్రెడిట్ కార్డును తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు/నిలుపుకోవచ్చు/పాక్షికంగా లేదా పూర్తిగా క్రెడిట్ కార్డు నిల్వబకాయిలో తక్షణ చెల్లింపును కోరవచ్చు. కార్డ్ మెంబర్ అందుకు ఎటువంటి నిరసన లేదా నిలదీత లేకుండా పై విషయాలను అంగీకరిస్తారు.

6.5 చెల్లింపు కోసం కార్డు ఖాతాలో ఏదైనా లావాదేవీ కోసం బ్యాంకుచే అందుకోబడిన ఏదైనా ఛార్జ్ స్లిప్ లేదా ఇతర చెల్లింపు అభ్యర్థన, అట్టి ఛార్జ్ స్లిప్ లేదా ఇతర అభ్యర్థనపై నమోదు చేయబడిన మొత్తము, కార్డ్‌మెంబర్ తన కార్డును ఉపయోగించడం ద్వారానే జరిగిందనడానికి ఖరారుతో కూడిన ఋజువు అవుతుంది. ఛార్జ్ స్లిప్ లేదా వోచర్ అందుబాటులో లేని చోట, అనగా., మెయిల్ ఆర్డర్ లేదా టెలిఫోన్ ఆర్డర్ లేదా ఎలక్ట్రానిక్ కామర్స్ (ఉదా. ఇంటర్నెట్) లావాదేవీ జరిగినచో, మరియు మీరు ఆ లావాదేవీని వివాదాస్పదం చేసినచో, కార్డ్‌మెంబర్ మొదట కార్డుపై గల నిల్వ బకాయిని కట్టివేస్తారు మరియు సంబంధిత మర్చంట్ వ్యవస్థాపనతో నేరుగా వివాదాన్ని పరిష్కరించుకుంటారు. అందుకు బ్యాంకు ఏ విధంగానూ, ఏది ఏమైనా సరే బాధ్యత వహించబోదు.

6.6 బ్యాంకుచే ఎప్పటికప్పుడు సమయానుగుణంగా తెలియజేయబడిన విధంగా కొన్ని నిర్దిష్ట ఉత్పత్తులు మరియు సేవల కొనుగోలుపై సర్‌ఛార్జ్ విధించబడవచ్చు. సర్‌ఛార్జ్ చెల్లింపు తప్పనిసరి మరియు అది కాలానుగుణంగా మారుతూ ఉండవచ్చు. పెట్రోల్ పంపుల వద్ద లావాదేవీలపై సర్‌ఛార్జ్, కనీసం రు.10- కి లోబడి ఉండేలా లావాదేవీ మొత్తముపై 2.5% గా ఉంటుంది. రైల్వే టిక్కెట్ల కొనుగోలు/రద్దు చేసుకోవడంపై సర్‌ఛార్జ్ అనేది IRCTC సర్వీస్ ఛార్జ్ + లావాదేవీ మొత్తంపై 1.8% గా ఉంటుంది.

6.7 ఏదైనా మర్చంట్ వ్యవస్థాపన కార్డును అంగీకరించడానికి నిరాకరిస్తే లేదా కార్డుపై సర్‌ఛార్జ్ విధించినట్లయితే అందుకు బ్యాంక్ ఎటువంటి బాధ్యతనూ వహించబోదు. అయినప్పటికీ, కార్డును స్వీకరించడానికి అట్టి నిరాకరణను లేదా మర్చంట్ వ్యవస్థాపనచే సర్‌ఛార్జ్ విధింపును కార్డ్‌మెంబర్ బ్యాంకుకు తెలియజేయాలి, ఈ ఫిర్యాదును బ్యాంకుచే ఎప్పటికప్పుడు తెలియజేయబడే చిరునామాలో లేదా హోదా పొందిన కస్టమర్ సర్వీస్ సెంటరులో దాఖలు చేయాలి.

6.8 కార్డ్‌మెంబర్ చే ఆర్డర్ చేయబడిన ఏదైనా మెయిల్ ఆర్డర్‌తో సహా, మర్చంట్ వ్యవస్థాపన మరియు/లేదా తృతీయ పక్ష సరఫరాదారుల నుండి కార్డ్ మెంబర్ చే కొనుగోలు చేయబడిన సేవల్లో లోపం/జాప్యం, డెలివరీ లేదా డెలివరీ కాకపోవడం వంటివాటితో సహా వాటికే పరిమితం కాకుండా వ్యాపార సరుకులు, ధర, ఖరీదు, నాణ్యత, పరిమాణం, వారంటీ, అధికారాలు, ప్రయోజనాలు మరియు సౌకర్యాలకు గాను బ్యాంకు ఏ విధంగానూ బాధ్యత వహించబోదు మరియు/లేదా నష్టబాధ్యతను తీసుకోబోదు. దాని కారణంగా ఉత్పన్నమయ్యే ఏదైనా వివాదాన్ని కార్డ్‌మెంబర్ నేరుగా మర్చంట్ వ్యవస్థాపన/తృతీయ పక్ష సరఫరాదారులతో పరిష్కరించుకోవాలి మరియు అలా చేయడంలో వైఫల్యం, కార్డ్‌మెంబర్ బ్యాంక్ పట్ల కలిగియుండే కర్తవ్యబాధ్యతల నుండి ఎటువంటి ఉపశమనం కలిగించదు.

6.9 ఒక మర్చంట్ వ్యవస్థాపనపై కార్డ్‌మెంబర్ చేసే క్లెయిమ్ ఏదైనా కూడా, అది బ్యాంక్ పైన సెట్ ఆఫ్ లేదా కౌంటర్‌క్లెయిమ్ యొక్క విషయం కాబోదు.

6.10 కార్డ్‌మెంబర్ పట్ల ఏది ఏమైనా ఏ తీరులోనైనా ఎటువంటి బాధ్యత వహించకుండానే మరియు దానికి కారణం చెప్పకుండానే బ్యాంకు తన సంపూర్ణ విచక్షణ మేరకు కార్డును నిలిపివేయవచ్చు/ ఉపసంహరించుకోవచ్చు. కార్డు మరియు ఈ కార్డ్‌మెంబర్ ఒప్పందము యొక్క నిలుపుదల వల్ల, దానితో అనుసంధానమైన అధికారాలు, ప్రయోజనాలు మరియు సౌకర్యాలు వాటంతట అవే రద్దు అవుతాయి.

6.11 తదనంతర ఫలితంగా కొనుగోలు రద్దు చేయబడినప్పటికీ సైతమూ, ఫైనాన్స్ లేదా రుసుము ఛార్జీలు పడకుండా నివారించుకోవడానికి గాను, స్టేట్‌మెంట్‌లో కనిపించేటటువంటి విమాన/రైలు టిక్కెట్లతో సహా అయితే వాటికే పరిమితం కాకుండా ఏవైనా/అన్ని వస్తువులు/ సేవలను కొనుగోలు చేసినందుకు కార్డ్‌మెంబర్ చెల్లించాల్సి ఉంటుందని తదుపరిగా మరింత స్పష్టం చేయబడింది. రద్దు కారణంగా తిరిగి చెల్లింపు చేయడమనేది, అట్టి రద్దు గురించి బ్యాంకుకు సమాచారం అందినప్పుడు మాత్రమే క్రెడిట్ కార్డు ఖాతాకు ( రద్దు ఛార్జీలు మినహాయించుకొని) జమ చేయబడుతుంది. కార్డ్ మెంబర్ కి ఎటువంటి నగదు రీఫండ్ ఇవ్వబడదు. సహేతుకమైన సమయం లోపున ఖాతా స్టేట్‌మెంట్‌లో గనక క్రెడిట్ చూపబడకపోతే, కార్డ్‌మెంబర్ తప్పనిసరిగా వెనువెంటనే బ్యాంకుకు తెలియజేయాల్సి ఉంటుంది.

6.12 ఈ కార్డ్‌మెంబర్ ఒప్పందం యొక్క చట్టాలు, నియమాలు, నిబంధనలు, మరియు నిబంధనలు మరియు షరతులకు విరుద్ధంగా కార్డును ఉపయోగించడం జరిగితే అందుకు కార్డ్‌మెంబర్ పూర్తి బాధ్యతను స్వీకరిస్తాడు మరియు మీ ఖాతా మరియు మీ మినహాయింపు చర్యలు/కమీషన్ మరియు/లేదా నిర్లక్ష్యానికి సంబంధించిన ఏవైనా బ్యాంకు విధించే ఇతర ఆర్థిక ఛార్జీలు మరియు అవుట్‌గోయింగ్‌లు, ఖర్చులు మరియు పర్యవసానాలకు మాత్రమే బాధ్యత పరిమితం కాకుండా వాటితో సహా బ్యాంకుకు నష్టపరిహారం చెల్లించడానికి మరియు ఏదైనా నష్టం, నాశనం, వడ్డీ, మార్పిడి వంటి వాటితో సహా మంచి చేసే బాధ్యత తీసుకోవడానికి తదుపరిగా బాధ్యత వహిస్తాడు.

6.13 బ్యాంకుచే కార్డ్ మెంబర్ కి అందించబడిన సేవలపై విధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలు/ఛార్జీలు/సుంకాలు చెల్లించడానికి కూడా కార్డ్ మెంబర్ బాధ్యత వహిస్తారు.

6.14 కార్డ్‌మెంబర్ ఇందుమూలంగా తాను విదేశీ కరెన్సీలో చేసిన ఖర్చులకు విధించే ఛార్జీలను బ్యాంకుచే ఎప్పటికప్పుడు తన సంపూర్ణ విచక్షణ మేరకు నిర్దేశించబడే రేటుకు సమానమైనట్టి రేటులో భారతీయ రూపాయల లోనికి మార్చడానికి అంగీకరిస్తారు మరియు బ్యాంకుకు ఆ అధికారం ఇస్తారు.

## 7. ఈఎంవి షరతులు మరియు నిబంధనలు

7.1 ఈఎంవి అనేది SMS / ఇమెయిల్ ద్వారా లేదా బ్యాంక్ సిస్టమ్‌లో రిజిస్టర్ అయి ఉన్న చిరునామాకు పంపించబడే ఒక పిన్. బ్యాంక్ క్రెడిట్ కార్డునుని ఉపయోగించి ఆఫ్‌లైన్ లావాదేవీలను నిర్వహించగలిగి ఉండడానికి కార్డ్‌మెంబర్‌కి ఈఎంవి అనేది అవసరం.

7.2 మొబైల్ ఫోన్ సేవా ప్రదాత(లు) లేదా ఇంటర్నెట్ సేవా ప్రదాత(లు) మరియు బ్యాంక్ నియంత్రణలో లేని ఇతర కారకాంశాలపై ప్రభావం చూపే కారకాంశము(ల)చే ఏదైనా ఈఎంవి స్వీకారం ఆలస్యం కావచ్చునని లేదా నివారించబడవచ్చునని కార్డ్‌మెంబర్ స్వీకరిస్తున్నారు మరియు అంగీకరిస్తున్నారు. బ్యాంకు, ఈఎంవి యొక్క డెలివరీకి గ్యారంటీని ఇవ్వదు. కార్డ్‌మెంబర్ బ్యాంకును, దాని డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు మరియు ఏజెంట్లను, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, పూర్తిగా లేదా పాక్షికంగా ఉత్పన్నమయ్యే అటార్నీ ఫీజులతో సహా, సంభవించే ఏవైనా మరియు ఈ క్రింది అన్ని నష్టాలు లేదా డ్యామేజీల నుండి స్వేచ్ఛగా మరియు హాని రహితంగా ఉంచడానికి అంగీకరిస్తున్నారు:

a) ఈఎంవి డెలివరీ కాకపోవడం, ఆలస్యంగా డెలివరీ కావడం లేదా తప్పు దిశగా డెలివరీ కావడం;

b) దాని ఫలితంగా బ్యాంక్ క్రెడిట్ కార్డుపై లావాదేవీలు చేయడంలో కార్డ్ మెంబర్ వైఫల్యం లేదా అసమర్థత; మరియు

c) ఈఎంవి యొక్క ఏదైనా దుర్వినియోగం, అనధికారిక వినియోగం, నష్టం లేదా దొంగతనం కారణంగా కార్డ్‌మెంబర్ అనుభవించిన ఏదైనా నష్టం లేదా డ్యామేజ్.

7.3 బ్యాంకుచే ఏ సమయంలోనైనా బ్యాంక్ యొక్క ఏకైక మరియు సంపూర్ణ విచక్షణతో మరియు ఎప్పటికప్పుడు నిర్దేశించబడిన విధంగా ఈఎంవి యొక్క రక్షణకు సంబంధించిన అన్ని ఆవశ్యకతలు, సూచనలు మరియు స్పెసిఫికేషన్లతో కార్డ్‌మెంబర్ సమ్మతి వహిస్తారు. పైన చెప్పబడిన సాధారణత్వానికి ఎటువంటి పక్షపాతం లేకుండా, కార్డ్‌మెంబర్ ఈఎంవిని ఉపయోగించడానికి కార్డ్‌మెంబర్‌తో పాటు మరొక వ్యక్తిని ఏ సమయంలోనూ అనుమతించరు లేదా అందుకు వీలు కల్పించరు.

7.4 ఈఎంవిని గోప్యంగా ఉంచడానికి కార్డ్‌మెంబర్ బాధ్యత వహిస్తారు మరియు ఈఎంవిని ఏ ఇతర పక్షానికి బహిర్గతం చేయరు మరియు ఈఎంవి మరియు/లేదా పాస్‌వర్డ్/లు ఏ ఇతర పక్షముచే/వారికి వెల్లడి కాకుండా నివారించడానికి అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటారు. ఈఎంవి ని అదేవిధంగా మొబైల్ ఫోన్ లేదా ఈఎంవి అందుకోబడిన పరికరం యొక్క భద్రతను నిర్ధారించడం మరియు అనధికారిక వాడకం నుండి వీటిని రక్షించడానికి కార్డ్‌మెంబర్ పూర్తి బాధ్యత వహిస్తారు.

7.5 ఈఎంవి ని ఉపయోగించి చేసిన లావాదేవీలన్నింటికీ కార్డ్‌మెంబర్ పూర్తి బాధ్యత వహిస్తారు.

7.6 ఈఎంవిని ఉపయోగించడం ద్వారా అధీకరించబడిన లావాదేవీల కోసం ఛార్జ్‌బ్యాక్‌ల కొరకు కార్డ్‌మెంబర్ అర్హత కలిగి ఉండబోరు.

7.7 ఈ క్రిందివి జరిగితే కార్డ్‌మెంబర్ వెంటనే 24-గంటల కస్టమర్ సర్వీస్‌కు కాల్ చేయడం ద్వారా బ్యాంకుకు తెలియజేయాలి:

(i) బ్యాంకుతో రిజిస్టర్ చేయబడి ఉన్న ఏదైనా నంబర్ లేదా పరికరం పోగొట్టుకుపోయినట్లయితే లేదా దొంగిలించబడినట్లయితే లేదా ఉద్దేశించిన విధంగా పని చేయడంలో విఫలమైతే,

(ii) ఏదైనా ఈఎంవి యొక్క భద్రత లేదా గోప్యత రాజీపడిందని లేదా ఏదైనా ఈఎంవిని అనధికారికంగా ఉపయోగించినట్లు అనుమానించడానికి కార్డ్‌మెంబర్‌కు ఏదైనా తెలిసి ఉంటే లేదా అందుకు కారణం ఉంటే, లేదా

(iii) ఆయా ఉదంతమును బట్టి, ఈఎంవి ఉత్పన్నం మరియు/లేదా స్వీకారం కోసం కార్డ్‌మెంబర్ ఉపయోగించినట్టి ఏదైనా మొబైల్ ఫోన్ లేదా ఇతర పరికరానికి (ఆయా ఉదంతమును బట్టి) ఏదైనా నష్టం, మార్పిడి మరియు/లేదా నంబర్ మార్పు జరిగి ఉంటే. ఇంతకు మునుపు పైన చెప్పిన వాటిలో దేనితోనైనా సమ్మతి వహించడంలో కార్డ్‌మెంబర్ యొక్క ఏదైనా వైఫల్యం వల్ల లేదా దానికి సంబంధించి ఉత్పన్నమయ్యే అన్ని నష్టాలు మరియు పర్యవసానాలకు కార్డ్‌మెంబర్ పూర్తిగా బాధ్యత వహిస్తారు మరియు అందుకు బాధ్యులుగా ఉంటారు. కార్డ్ మెంబర్ నిర్లక్ష్యం కారణంగా ఈఎంవి యొక్క నష్టం, దొంగతనం లేదా దుర్వినియోగం కారణంగా ఉత్పన్నమయ్యే ఆర్థికపరమైన నష్టబాధ్యతకు మరియు కార్డ్ మెంబర్ బాధ్యులు మరియు వాటిని అతనే భరిస్తారు. అది కార్డు ఖాతా యొక్క రద్దుకు దారితీయవచ్చు.

7.8 ఈఎంవి దుర్వినియోగం చేయబడిందని లేదా సరైన అధికరణ లేకుండా ఉపయోగించబడుతున్నదని గనక బ్యాంక్ విశ్వసిస్తే, అట్టి ఏవైనా లావాదేవీలను తిరస్కరించే హక్కు బ్యాంకుకు ఉంటుంది.

7.9 వాడకమును గమనించకుండానే కాలానుగుణంగా ఎప్పటికప్పుడు బ్యాంక్ తన స్వంత మరియు సంపూర్ణ విచక్షణతో ఈఎంవి ని రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటుంది, లేదా ఏ కారణం చెప్పకుండానే ఈఎంవి యొక్క స్థానాంతరం లేదా మార్పుచేర్పులు చేయాల్సిన అవసరం కలగవచ్చు కాబట్టి దాని ఫలితంగా జరిగిన ఎటువంటి నష్టం లేదా డ్యామేజీకి బ్యాంకు బాధ్యత వహించదు.

## 8. నగదు అడ్వాన్సులు

8.1 బ్యాంక్ యొక్క ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్‌లు (ఎటిఎంలు), ఎంపిక చేయబడిన భాగస్వామి బ్యాంకులు మరియు ఎప్పటికప్పుడు సమయానుగుణంగా బ్యాంకుచే తన స్వంత సంపూర్ణ విచక్షణ మేరకు అందించబడే ఇతర ప్రదేశాల నుండి/అనుమతించబడిన వ్యవస్థాపనల నుండి నగదు తీసుకోవడానికి కార్డ్‌మెంబర్ క్రెడిట్ కార్డును ఉపయోగించుకోవచ్చు, మరియు అదేవిధంగా బ్యాంకుచే సమయానికి తగ్గట్టుగా అనుమతించబడే డిమాండ్ డ్రాఫ్ట్ సదుపాయంతో సహా దానికే పరిమితం కాకుండా ఏదైనా ఇతర నగదు సమానమైన లావాదేవీల కోసం కూడా ఉపయోగించుకోవచ్చు. అటువంటి అన్ని నగదు అడ్వాన్సులు మరియు నగదు సమానమైన ఏవైనా లావాదేవీల కోసం, విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టము, 1999 క్రింద నిర్దేశించబడిన విదేశీ మారక ద్రవ్య చట్టం మరియు దాని క్రింద చేయబడిన మరియు ఆర్‌బిఐ మరియు ఇతర ప్రభుత్వ సంస్థలచే తదుపరిగా నోటిపై చేయబడిన నియమ నిబంధనలతో సహా అన్ని చట్టాలు, నియమాలు మరియు నిబంధనల పట్ల కార్డ్‌మెంబర్ సమ్మతి వహించాల్సి ఉంటుంది. నగదు అడ్వాన్సుల కోసం బ్యాంకుచే మీకు అందించబడిన ఎటిఎం పిన్/కోడ్‌ను కార్డ్‌మెంబర్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరైనా ఇతర వ్యక్తికి వెల్లడించకూడదు. ఎవరైనా వ్యక్తి దానిని కనుగొనకుండా నిరోధించడానికి కార్డ్‌మెంబర్ అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటారు.

8.2 ఎవరైనా వ్యక్తి దానిని కనుగొనకుండా నిరోధించడానికి కార్డ్‌మెంబర్ అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటారు. అందుబాటులో ఉన్న నగదు ఉపసంహరణ పరిమితికి లోబడి, బ్యాంకుచే ఎప్పటికప్పుడు కాలానుగుణంగా పేర్కొనబడే మరియు/ లేదా తెలియజేయబడే విధంగా కార్డ్ మెంబర్ క్రెడిట్ కార్డు పైన నగదు ఉపసంహరణ పరిమితి మొత్తం వరకూ నగదు అడ్వాన్సును పొందవచ్చు మరియు అట్టి నిబంధనలు మరియు షరతులు నగదు అడ్వాన్స్ లావాదేవీలకు వర్తిస్తాయి.

8.3 ఛార్జీలు మరియు వాటికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు కార్డ్‌మెంబర్ కి లిఖితపూర్వకంగా తెలియజేయబడతాయి. అట్టి ఛార్జీలు బ్యాంక్ యొక్క స్వంత విచక్షణ మేరకు మార్పుకు లోబడి ఉంటాయి మరియు ఉపసంహరణ చేసుకున్న తేదీ నుండి పరిష్కరణ జరిగే తేదీ వరకూ విధించబడతాయి.

8.4 డిఫాల్ట్ జరిగినప్పటి నుండి డిఫాల్ట్ వడ్డీ రేట్లు అమలు లోనికి వస్తాయి. కార్డ్‌మెంబర్ యొక్క నెలవారీ ఫైనాన్స్ ఛార్జీలను నిర్ణయించడంలో పరిగణించబడే అంశాల యందు, కార్డ్‌మెంబర్ యొక్క గత కాలం, కార్డ్‌మెంబర్ ఖాతాల వాడకం మరియు పనితీరు యొక్క ఇతర సూచికలకు అదనంగా ఏవైనా డిఫాల్ట్ లు ఉంటే వాటి స్వభావంతో సహా మొత్తం మీద మీ క్రెడిట్ పనితీరు చేరి ఉండవచ్చు.

## 9. ఇతర రుసుములు/ఛార్జీలు

9.1 ఛార్జీలు (ప్లేస్‌మెంట్ మరియు డూప్లికేట్ స్టేట్‌మెంట్ కోసం), నగదు అడ్వాన్సుపై లావాదేవీ రుసుము, ఔట్‌స్టేషన్ రుసుము కోసం కలెక్షన్ ఛార్జీలు, చట్టపరమైన ఖర్చు మరియు/లేదా బ్యాంకుచే చేయబడిన లేదా విధించబడిన ఏవైనా ఇతర రుసుములు/ ఛార్జీలు మొదలైన వాటితో సహా వాటికే పరిమితం కాకుండా అన్ని ఛార్జీలను చెల్లించడానికి కార్డ్ సభ్యుడు అంగీకరించాల్సి ఉంటుంది.

## 10. వస్తువులు మరియు సేవల పన్ను

10.1 భారత ప్రభుత్వం ద్వారా తెలియజేయబడిన వస్తువులు మరియు సేవల పన్నును లేదా భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కాలానుగుణంగా ఎప్పటికప్పుడు వర్తించే నిర్ణీత రుసుములు, ఫైనాన్స్ ఛార్జీలపై విధించబడే ఏదైనా అట్టి రేటును చెల్లించడానికి కార్డ్ మెంబర్ అంగీకరించాలి. వస్తువులు మరియు సేవల పన్ను కార్డ్ మెంబర్ యొక్క నెలవారీ బిల్లింగ్ స్టేట్‌మెంట్ పైన ప్రతిఫలిస్తుంది

## 11. అలర్టులు

11.1 తమ కార్డు ఖాతా యొక్క స్థితి గురించి బ్యాంక్ తమకు తెలియజేస్తూ ఉంటుందని మరియు SMS మరియు/లేదా ఇమెయిల్ లేదా ఏదైనా ఇతర కమ్యూనికేషన్ మార్గం ద్వారా తమకు సందేశాలను పంపించడం ద్వారా ఎప్పటికప్పుడు ఏదైనా ఇతర సమాచారాన్ని అందిస్తుందనీ మరియు అందుకు తమకు ఎటువంటి అభ్యంతరం ఉండబోదనీ కార్డ్ మెంబర్ అంగీకరించాలి. బ్యాంక్, తన స్వంత విచక్షణ ప్రకారం, సదరు సమాచారం/అలర్ట్ సేవల కొరకు రుసుము/ఛార్జీని వసూలు చేయడానికి ఎంచుకోవచ్చుననీ, ఏది ఏమైనా అందుకు కార్డ్ మెంబర్ కి ఎటువంటి అభ్యంతరం ఉండదనీ తదుపరిగా కార్డ్ మెంబర్ అంగీకరిస్తున్నారు.

**లభ్యత**

11.1 SMS సదుపాయం ప్రస్తుతం భారతదేశంలోని ఆర్‌బిఎల్ బ్యాంక్ శాఖలతో ఖాతాలు కలిగి ఉన్న నివాస భారతీయ క్రెడిట్ కార్డుదారులకు మాత్రమే అందుబాటులో ఉంది.

11.2 SMS సౌకర్యం నిర్దిష్ట సెల్యులార్ సర్వీస్ ప్రదాతల ("సిఎస్‌పి") ద్వారా అందించబడుతుంది మరియు అందువల్ల సిఎస్‌పి తన సేవలను అందించే ప్రాంతాలలో మరియు భారతదేశంలో సిఎస్‌పి యొక్క సేవల చందాదారులకు అందుబాటులో ఉంటుంది.

11.3 క్రెడిట్ కార్డుదారు సిఎస్‌పి యొక్క సెల్యులార్ వలయాలలో లేదా అటువంటి సిఎస్‌పి యొక్క రోమింగ్ నెట్‌వర్క్‌లో భాగమైన వలయాలలో ఉంటే మాత్రమే అలర్టులు క్రెడిట్ కార్డుదారుకు పంపించబడతాయి.

11.4 ఒకవేళ అనుకూలంగా ఉంటే, ఆర్‌బిఎల్ బ్యాంక్, కవరేజీని పెంచడానికి గాను మరిన్ని సెల్యులార్ సర్వీస్ ప్రదాతల ద్వారా సదుపాయాలను అందించవచ్చు.

11.5 అన్ని కార్యక్రమాలకూ పై నిబంధనలు చెల్లుబాటు అవుతాయి, వాటి క్రిందనే ఆర్‌బిఎల్ బ్యాంక్ SMS సదుపాయాన్ని ఉపయోగించి సమాచారాన్ని పంపిస్తుంది.

## 12. లాయల్టీ ప్రోగ్రాము మరియు ఇతర కార్యక్రమాలు

12.1 ఆర్‌బిఎల్ బ్యాంక్ (ఆర్‌బిఎల్ బ్యాంక్) కార్డు రివార్డుల ప్రోగ్రామ్ లేదా క్రెడిట్ కార్డ్/సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ("ప్రోగ్రామ్")తో అందించబడే అట్టి ఇతర లాయల్టీ ప్రోగ్రామ్, తమ ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డుపై ఎప్పటికప్పుడు ఖర్చు చేయడం ద్వారా పాయింట్లను ("పాయింట్‌లు) కూడగట్టుకోవడానికి అర్హతగల ఆర్‌బిఎల్ బ్యాంక్ కార్డ్‌మెంబర్లను ("కార్డ్‌మెంబర్(లు)") అనుమతిస్తుంది. అట్టి క్రెడిట్ కార్డులపై కూడగట్టుకోబడిన పాయింట్లను ఆర్‌బిఎల్ బ్యాంక్ లేదా సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ జారీ చేయబడిన ప్రతిపత్తి సంస్థచే అందించబడే విస్తృత రకాల రివార్డుల కోసం మార్పిడి చేసుకోవచ్చు.

12.2 ప్రోగ్రాములో పాల్గొనడమనేది స్వచ్ఛందము. బ్యాంకుకు సమాచారాన్ని పంపించడం ద్వారా కార్డ్‌మెంబర్ ఈ ప్రోగ్రామ్ నుండి వైదొలగవచ్చు.

12.3 కార్డ్‌మెంబర్ అతను/ఆమె మామూలుగా చేసే విధంగానే అతని/ఆమె యొక్క ఆర్‌బిఎల్ బ్యాంక్ కార్డును ఉపయోగించడం కొనసాగించవచ్చు. ప్రోగ్రాములో పాల్గొనడానికి గాను వార్షిక రుసుము ఆర్‌బిఎల్ బ్యాంక్ /ఎప్పటికప్పుడు సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు జారీ చేయబడే వాణిజ్యపరమైన లేదా వ్యాపార ప్రతిపత్తి సంస్థచే నిర్ణయించబడిన విధంగా ఉంటుంది. ఎన్‌రోల్‌మెంట్ డేటా – అనగా, ఇప్పటికే ఉన్నట్టి కార్డ్‌మెంబర్ల కోసం ప్రోగ్రామును ప్రారంభించిన తేదీ మరియు కొత్త కార్డ్‌మెంబర్ల కోసం ఆర్‌బిఎల్ బ్యాంక్ ద్వారా కార్డ్ ఖాతాను ఏర్పరచినట్టి తేదీ అని అర్థం వస్తుంది. ఎన్‌రోల్‌మెంట్ సంవత్సరం-అనగా, ఎన్‌రోల్‌మెంట్ తేదీ నాడు మొదలై "ఏదైనా 12-నెలల వ్యవధి" అని అర్థం.

12.4 పాయింట్లు నెలవారీ బిల్లింగ్ స్టేట్‌మెంట్ పైన ప్రతిఫలిస్తాయి.

12.5 ప్రోగ్రామ్ క్రింద క్రెడిట్ కార్డుకు ఛార్జ్ చేయబడే అన్ని ఖర్చులు ఎప్పటికప్పుడు ఆర్‌బిఎల్ బ్యాంక్ ద్వారా మినహాయించబడిన ఖర్చులు తప్ప, పాయింట్లను సంపాదించడానికి అర్హత కలిగి ఉంటాయి. పాయింట్లు సంపాదించుకోవడానికి ప్రస్తుతం అర్హత పొందని ఖర్చులు ఈ క్రింది వాటితో సహా, వాటికే పరిమితం కాకుండా ఉంటాయి:

a) బ్యాలన్స్ బదిలీ

b) నగదు అడ్వాన్సులు

c) ఫైనాన్షియల్ ఛార్జీలు (ఉదా. ఆలస్యపు చెల్లింపు రుసుములు, అంగీకరించబడని చెక్కు ఛార్జీలు, సర్వీస్ రుసుము, లావాదేవీ ఛార్జీలు)

d) వివాదముతో కూడిన లావాదేవీలు

e) పెట్రోలు పంపులు/సర్వీస్ స్టేషన్‌ల వద్ద చేసే ఏవైనా కొనుగోళ్లు, ప్రత్యేకించి కార్డ్‌మెంబర్‌కు ఇతరత్రా తెలియజేసి ఉంటే తప్ప.

f) ప్రోగ్రాము కొరకు ఎన్‌రోల్‌మెంట్ రుసుము చెల్లింపు - మనీట్యాప్ ప్రోగ్రామ్ కొరకు, నగదు

12.6 కార్డ్‌మెంబర్ అతని/ఆమె ఎన్‌రోల్‌మెంట్ తేదీకి మునుపు చేసిన ఏవైనా ఛార్జ్(ల) కొరకు పాయింట్లను కూడగట్టుకోలేరు.

12.7 క్రెడిట్ కార్డుపై కార్డ్‌మెంబర్ కూడగట్టుకున్న పాయింట్లను రీడెంప్షన్ సమయంలో అతని/ఆమె ఇతర క్రెడిట్ కార్డుల పాయింట్లతో కలిపి ఉపయోగించుకోలేరు లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ప్రత్యేకంగా తెలియజేయబడి ఉంటే తప్ప ఏదైనా ఇతర కస్టమర్ లాయల్టీ ప్రోగ్రాముకు బదిలీ చేసుకోలేరు.

12.8 బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు కొన్ని క్రెడిట్ కార్డులు/వాటి సంబంధిత కార్డ్‌మెంబర్లకు, నిర్దిష్ట ఖర్చులు మరియు వాటి ద్వారా కూడగట్టుకోబడిన పాయింట్లపై సదరు నగదు ద్రవ్య విలువను అందించాలని ఎంచుకుంటే తప్ప, కూడగట్టుకున్న పాయింట్లకు నగదు విలువ మరియు/లేదా ఏదైనా ద్రవ్య విలువ ఉండదు.

12.9 తిరిగి వచ్చిన వస్తువులు లేదా సేవలు లేదా బిల్లింగ్ వివాదాల నుండి ఉత్పన్నమైన వాటితో సహా ఏవైనా క్రెడిట్‌లు ఉన్నట్లయితే, అవి పాయింట్లకు సర్దుబాట్లు చేయబడతాయి. ఒకవేళ వివాదాస్పద లావాదేవీ గనక కార్డ్‌మెంబర్‌కు అనుకూలంగా పరిష్కరించబడినట్లయితే లేదా లావాదేవీ రివర్స్ అయిన చోట, దామాషా పాయింట్‌లు కూడా రివర్స్ చేయబడి మరియు ఒకవేళ అప్పటికే క్రెడిట్ చేయబడకపోతే కార్డ్‌మెంబర్ ఖాతాకు జమ చేయబడతాయి. అదేవిధంగానే, వస్తువుల వాపసు లేదా వివాదాస్పద లావాదేవీ గనక కార్డ్‌మెంబర్‌కి వ్యతిరేకంగా పరిష్కరించబడిన సందర్భంలో, ఒకవేళ ఇప్పటికే క్రెడిట్ చేయబడి ఉంటే, దామాషా పాయింట్లు కార్డ్‌మెంబర్ ఖాతాకు డెబిట్ చేయబడతాయి/ఖాతా నుండి తీసివేయబడతాయి. రిడీమ్ జరిగిన మీదట, కార్డు ఖాతాలో కూడగట్టుకోబడిన పాయింట్ల నుండి రిడీమ్ చేసుకోబడిన పాయింట్లు ఆటోమేటిక్‌గా తీసివేయబడతాయి.

12.10 ఆర్‌బిఎల్ బ్యాంక్ తన అత్యుత్తమ ప్రయత్నం ప్రాతిపదికన, క్రెడిట్ కార్డుకు సంబంధించి దాని ఖాతా స్టేట్‌మెంట్‌లోని ప్రాథమిక కార్డ్‌మెంబర్‌కి సదరు నెలవారీ స్టేట్‌మెంట్ ముగింపు తేదీకి ముందు వెంటనే కూడగట్టుకున్న పాయింట్ల సంఖ్య గురించి తెలియజేస్తుంది.

12.11 ఒకవేళ కార్డ్‌మెంబరుచే స్వచ్ఛందంగా క్రెడిట్ కార్డు రద్దు చేసుకోబడిన పక్షములో లేదా మరేదైనా ఇతర కారణాల వల్ల రద్దు చేయబడినచో, క్రెడిట్ కార్డ్ రద్దు చేయబడిన తర్వాత ఏవైనా నిలిచిపోయి ఉన్న రివార్డ్ పాయింట్లు వాటంతట అవే మురిగిపోతాయి మరియు జప్తు చేసుకోబడతాయి. ఒకవేళ క్రెడిట్ కార్డు, ఏ కారణం చేతనైనా ఏది ఏమైనా, ఆర్‌బిఎల్ బ్యాంక్ చే బ్లాక్ చేయబడినా లేదా నిలిపివేయబడినా, కూడగట్టుకున్న పాయింట్లు జప్తు చేసుకోబడతాయి, అయితే క్రెడిట్ కార్డు వాడకం గనక పునరుద్ధరించబడినట్లయితే, ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క స్వంత విచక్షణ మేరకు అవి పునరుద్ధరించబడవచ్చు.

12.12 కంప్యుటేషన్ (గణన), మురిగిపోవడం, రద్దు కావడం, జప్తు, క్రెడిట్, డెబిట్ మరియు పాయింట్ల పునరుద్ధరణపై ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క నిర్ణయం కార్డ్‌మెంబర్‌పై అంతిమంగా, నిశ్చయాత్మకంగా మరియు కట్టుబడి ఉండేలా ఉంటుంది.

12.13 రిడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న పాయింట్లు అనగా, రివార్డ్ కేటలాగ్ నుండి వ్యాపార సరుకుల (వస్తువులు/సేవలు) కోసం లేదా మర్చంట్ వ్యవస్థాపన వద్ద లభించే రివార్డ్ సర్టిఫికెట్ కోసం కార్డ్‌మెంబర్ రిడీమ్ చేసుకోగల పాయింట్లు లేదా సంబంధిత క్రెడిట్ కార్డులకు తక్షణ రిడెంప్షన్, నగదు రిడెంప్షన్ మరియు బహుమతి వోచర్‌లకు నిర్దిష్టంగా పరిమితం కాకుండా ఏ విధంగానైనా రిడీమ్ చేసుకోవచ్చునని అర్థం.

12.14 కార్డ్‌మెంబర్‌కు తదనంతరం తెలియజేసిన తర్వాత బ్యాంక్, కార్డ్‌మెంబర్ తన ప్రోగ్రామ్(ల)లోనైనా పాల్గొనడం కోసం ఒక మొత్తాన్ని (ఇకపై "మొత్తము" అని పిలువబడుతుంది) డెబిట్ చేయవచ్చని కార్డ్‌మెంబర్ అర్థం చేసుకుంటున్నారు. అటువంటి మొత్తము డెబిట్ చేయబడిన అనంతరం, కార్డ్‌మెంబర్ గనక తన కార్డు వాడకానికి సంబంధించి బ్యాంకుచే పంపించబడిన స్టేట్‌మెంట్ అందిన 7 రోజులలోపు వ్రాతపూర్వకంగా ప్రోగ్రామ్‌లో పాల్గొనకూడదనే ఉద్దేశ్యాన్ని బ్యాంకుకు తెలియజేసినట్లయితే, ఆ మొత్తము కార్డ్‌మెంబర్ ఖాతాకు బ్యాంకుచే జమ చేయబడుతుంది.

12.15 ఒక స్టేట్‌మెంట్ విడతలో కార్డ్‌మెంబర్ చే సంపాదించుకోబడిన పాయింట్ల సంఖ్యను కార్డ్‌మెంబర్‌కు తెలియజేయాల్సి ఉంటుంది. ఈ రివార్డ్ పాయింట్లను రీడీమ్ చేసుకోగల రేటు మరియు తీరు మాత్రం బ్యాంక్ యొక్క స్వంత విచక్షణపై ఆధారపడి ఉంటుంది, బ్యాంకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఎప్పుడైనా రేటును మార్చవచ్చు.

12.16 ఒకవేళ సంబంధిత తేదీలో, కార్డు సదుపాయం ఉపసంహరించబడినా లేదా రద్దు చేయబడినా లేదా కార్డ్ ఖాతా గడువు ముగిసిన ఖాతాగా చూపబడినా పాయింట్లను కూడగట్టుకోవడం లేదా రిడెంప్షన్ అనుమతించబడదు.

12.17 కార్డ్‌మెంబర్ తన పాయింట్లను మరొక వ్యక్తికి బదిలీ చేయలేరు లేదా మీరు బ్యాంకుతో కలిగి ఉన్న మరే ఇతర కార్డుతో వాటిని కలపలేరు. అయినప్పటికీ, బ్యాంక్, తన స్వంత విచక్షణ మేరకు, నిర్దిష్ట సందర్భాలలో నిర్దిష్ట స్కీమ్‌ల కొరకు పాయింట్ల బదిలీని అనుమతించవచ్చు మరియు దాని గురించి ఎప్పటికప్పుడు కార్డ్‌మెంబర్ కి తెలియజేయవచ్చు.

12.18 బ్యాంక్ యొక్క పాయింట్ల కంప్యుటేషన్ (గణన) అంతిమమైనది, నిశ్చయాత్మకమైనది మరియు కార్డ్‌మెంబర్ అందుకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది మరియు ఏ కారణం చేతనైనా వివాదాస్పదం చేయకూడదు లేదా ప్రశ్నించకూడదు.

12.19 కార్డ్‌మెంబర్ కూడగట్టుకున్న మరియు రీడీమ్ చేసుకోబడని పాయింట్ల గడువు 24 నెలలతో ముగుస్తుంది మరియు జప్తు చేసుకోబడినట్లుగా భావించబడుతుంది.

12.20 పాయింట్ల యొక్క రిడెంప్షన్ కోసం అభ్యర్థనను స్వీకరించే సమయం నాటికి ఆర్‌బిఎల్ బ్యాంకుచే క్రెడిట్ కార్డ్ గడువు దాటి, నిలిపివేయబడి, బ్లాక్ చేయబడి, రద్దు చేయబడి లేదా ఎత్తివేయబడి ఉండకూడదు.

12.21 కూడగట్టుకున్న పాయింట్లను ప్రాథమిక కార్డ్‌మెంబర్ మాత్రమే రీడీమ్ చేసుకోవచ్చు మరియు అదనపు కార్డ్‌మెంబర్ చే కాదు.

12.22 ప్రోగ్రామ్ కేటలాగులో మరియు ఆర్‌బిఎల్ బ్యాంకుచే ఎప్పటికప్పుడు జారీ చేయబడే ఇతర మెయిలర్లు అనగా సరుకులు, షాపింగ్, డైనింగ్, ప్రయాణం, వినోదం, ఫీజు మినహాయింపులు, ఆర్థిక సేవలు, క్రెడిట్ కార్డ్ అప్‌గ్రేడ్ లలో వివరించబడిన విధంగా, వివిధ రకాల రివార్డుల కోసం పాల్గొంటున్న మర్చంట్ వ్యవస్థాపనలలో పాయింట్లను రీడీమ్ చేసుకోవచ్చు.

12.23 రిడెంప్షన్ అభ్యర్థనను ఉంచగలగడానికి గాను కార్డ్‌మెంబర్ www.rblrewards.com పై రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. కార్డ్ మెంబర్ తమకు సంబంధించిన పాయింట్ల రిడెంప్షన్ కోసం స్థితి మరియు ఆప్షన్లను వీక్షించడానికి కూడా వెబ్‌సైట్‌ను ప్రాప్యత చేసుకోవచ్చు.

12.24 రిడెంప్షన్ సర్టిఫికెట్లు/వోచర్లు లేదా బహుమతుల డెలివరీలో జరిగిన ఏదైనా ఆలస్యం లేదా నష్టానికి RBL బ్యాంక్ బాధ్యత వహించబోదు.

12.25 రీడీమ్ చేయబడిన పాయింట్లు ఇతర రివార్డుల కోసం మార్పిడి చేయబడవు లేదా ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు లేదా క్రెడిట్ కోసం తిరిగి చెల్లించబడేవి, మార్పిడి చేయదగినవి లేదా బదిలీ చేయబడేవి కావు మరియు రీడీమ్ చేయబడిన అట్టి పాయింట్లు తిరిగి పాయింట్లుగా మార్చబడజాలవు. ఒకవేళ ఏదైనా, మరొక భాగస్వామి లాయల్టీ ప్రోగ్రాము కొరకు మార్పిడి చేసుకోబడితే మాత్రం, ఆ పాయింట్లు తిరిగి వెనక్కి బదిలీ చేయబడవు.

12.26 రివార్డులు అన్నీ లభ్యతకు లోబడి ఉంటాయి మరియు కొన్ని నిర్దిష్ట నిర్బంధాలు వర్తించవచ్చు. రిడెంప్షన్ పద్ధతి మరియు ఒక్కొక్క రివార్డుకు సంబంధించిన అదనపు నిబంధనలు మరియు షరతులు కార్డ్‌మెంబర్‌కు జారీ చేయబడిన రిడెంప్షన్ సర్టిఫికెట్‌లు/వోచర్లలో నిర్దిష్టంగా ఏర్పరచబడి ఉంటాయి.

12.27 ఏదైనా అదనపు భోజనం, రవాణా, వసతి ఏర్పాట్లు, కొరియర్ లేదా ఏదైనా రివార్డు యొక్క రిడెంప్షన్ కి సంబంధించి చేసిన ఇతర ఖర్చులు అన్నీ కార్డ్‌మెంబర్ యొక్క పూర్తి బాధ్యత అయి ఉంటాయి.

12.28 భోజనం, ప్రయాణం లేదా హోటల్ వసతి కోసం రిడెంప్షన్ సర్టిఫికెట్ జారీ చేయడం అనేది ఒక రిజర్వేషన్ గా భావించబడదు. రిజర్వేషన్లను అన్నింటినీ చేసుకోవడానికి మరియు అతను/ఆమె రిడీమ్ చేయబోయే రివార్డు(ల)కు సంబంధించి, పాల్గొంటున్న మర్చంట్ వ్యవస్థాపన (ల)కు తెలియజేయడానికి కార్డ్‌మెంబర్ బాధ్యత వహిస్తారు.

12.29 క్రెడిట్ కార్డును ఉపయోగించడం ద్వారా యాక్టివేట్ చేయబడిన ఇతర ఆర్‌బిఎల్ బ్యాంక్ ప్రయోజనాలు, ప్రోగ్రామ్ కింద రివార్డులుగా స్వీకరించబడిన వస్తువులు లేదా సేవలకు వర్తించవు.

12.30 పాయింట్ నుండి రీడీమ్ చేసుకోబడిన ఉత్పత్తి మరియు/లేదా సేవలలో ఏ విధమైన లోపము లేదా కొరతతో పాటుగా దానికి మాత్రమే పరిమితం కాకుండా లేదా పాయింట్లను వాడకపోవడం లేదా ఉపయోగించిన కారణంగా ఉత్పన్నమయ్యే ఏదైనా క్లెయిముకు సంబంధించి కానీ, లేదా డైనింగ్, ప్రయాణం లేదా హోటల్ వసతి కోసం రిడెంప్షన్ సర్టిఫికెట్‌ను ఉపయోగించడం లేదా పాయింట్ల రిడెంప్షన్ ద్వారా సంపాదించుకున్న ఏదైనా ఉత్పత్తి సేవ యొక్క వినియోగం, మన్నిక, వ్యాపార సామర్థ్యం పట్ల ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఏది ఏమైనా ఏ విధంగానైనా బాధ్యత వహించదు లేదా నష్టబాధ్యతను తీసుకోదు.

12.31 ప్రోగ్రాములో పాయింట్ల సంపాదన మరియు రిడెంప్షన్ కి సంబంధించిన మోసం మరియు/లేదా దురుపయోగం జరిగినచో, పాయింట్లను జప్తు చేసుకోవడంతో పాటు క్రెడిట్ కార్డ్ నిలిపివేయబడటం మరియు రద్దు కావడానికి దారితీస్తుంది.

12.32 రివార్డుల రిడెంప్షన్ పైన కార్డ్‌మెంబర్ చే అందజేయబడిన సమాచారము ఆర్‌బిఎల్ బ్యాంక్ లేదా దాని మర్చంట్ వ్యవస్థాపనలచే పరిపాలనా సంబంధిత ఉద్దేశ్యాల కోసం, కార్డ్‌మెంబర్ నుండి వ్రాతపూర్వకంగా లేదా ఇతరత్రా ఎటువంటి అనుమతిని పొందకుండానే ఉపయోగించుకోబడవచ్చు.

12.33 ప్రభుత్వము, ఏదైనా ఇతర అధికార యంత్రాంగం, సంస్థ లేదా ఏదైనా ఇతర పాల్గొంటున్న వ్యాపార వ్యవస్థాపనకు చెల్లించాల్సిన ఏవైనా పన్నులు లేదా ఇతర నష్టబాధ్యతలు లేదా ఛార్జీలు, పైన చెప్పబడిన విధంగా లేదా ఇతరత్రా పాయింట్ల రిడెంప్షన్ పై కార్డ్‌మెంబర్‌కి ఉత్పన్నమయ్యే లేదా కూడగట్టబడేవి కార్డ్‌మెంబర్ యొక్క స్వంత ఖాతాకు మాత్రమే ఉంటాయి.

12.34 కార్డ్‌మెంబర్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే, ఏ సమయంలో అయినా రివార్డులు, రివార్డు షరతులు లేదా పాయింట్ల గణన యొక్క ప్రాతిపదిక, లేదా ప్రోగ్రామ్ యొక్క నిబంధనలు మరియు షరతులను రద్దు చేసే, మార్చే లేదా ప్రత్యామ్నాయం చేసే హక్కు ఆర్‌బిఎల్ బ్యాంకుకు ఉంటుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ తాను అవసరమని భావించిన ఏ సమయంలోనైనా సంపాదించుకున్న పాయింట్లకు ఎటువంటి నష్టబాధ్యత లేకుండా, ప్రోగ్రామును నిలిపివేయవచ్చు లేదా ముగించవచ్చు.

12.35 ప్రోగ్రాము క్రింద పాల్గొంటున్న వ్యాపార వ్యవస్థాపనలు/ సహ-బ్రాండెడ్ వాణిజ్య లేదా వ్యాపార ప్రతిపత్తి సంస్థచే అందించబడిన/అందించబోయే వస్తువులు మరియు/లేదా సేవల యొక్క రకం, నాణ్యత లేదా బిగువుకు సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంక్ వ్యక్తీకరించి గానీ లేదా విధింపుతో గానీ ఎటువంటి వారెంటీలు లేదా విజ్ఞప్తులను చేయదు. వర్తించే చోట, వ్యాపార వస్తువులు తయారీదారు నుండి వారంటీ సమాచారంతో పాటు జతపరచబడి ఉండవచ్చు మరియు ఏవైనా క్లెయిములను తప్పనిసరిగా తయారీదారు లేదా సేవా ప్రదాత లేదా సహ-బ్రాండెడ్ వాణిజ్య లేదా వ్యాపార సంస్థకు మాత్రమే మళ్లించాలి

12.36 ప్రోగ్రాము క్రింద రివార్డులుగా అందుకున్న వస్తువులు లేదా సేవలకు సంబంధించిన ఏదైనా వివాదము, కార్డ్‌మెంబర్ మరియు వస్తువులు లేదా సేవలను సరఫరా చేసిన భాగస్వామ్య వ్యాపారి వ్యవస్థాపన మధ్య పరిష్కరించుకోబడుతుంది. అటువంటి వివాదాలను పరిష్కరించడానికి లేదా వివాదానికే సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎటువంటి బాధ్యతనూ భరించదు.

12.37 ప్రతి ప్రోగ్రాము ప్రత్యేకమైన నిర్దిష్ట షరతులు మరియు నిబంధనలచే శాసించబడుతుంది (ఇకనుండి ముందుకు "ప్రోగ్రామ్ షరతులు మరియు నిబంధనలు"). అయినప్పటికీ, అటువంటి ప్రోగ్రామ్ షరతులు మరియు నిబంధనలు కార్డ్‌మెంబర్ ఒప్పందమును ఏ విధంగానూ సవరించవు మరియు ఇందులో సూచించబడిన అయితే నిర్వచించబడని ఏదైనా పదము కార్డ్‌మెంబర్ ఒప్పందానికి అనుగుణంగా అన్వయించుకొని తర్జుమా చేయబడవచ్చు.

12.38 ఈ ప్రోగ్రాముకు సంబంధించిన ఏదైనా విషయానికి సంబంధించి మరియు ఏదైనా రివార్డును నెరవేర్చడానికి సంబంధించి కార్డ్‌మెంబర్ చే ఏదైనా మౌఖిక లేదా ఎలక్ట్రానిక్ సూచన లేదా విచారణకు ప్రతిస్పందనగా ఆర్‌బిఎల్ బ్యాంక్ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క ఏదైనా చిత్తశుద్ధి చర్యకు ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ ఆపాదించదగిన ఏదైనా నష్టం, డ్యామేజ్, బాధ్యత, ఖర్చు మొదలైనవాటిని క్లెయిమ్ చేయడానికి లేదా ఆరోపించడానికి కార్డ్‌మెంబర్‌కు అర్హత కల్పించబడి ఉండదు మరియు కార్డ్‌మెంబర్ అందుకు సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంకుకు నష్టపరిహారం చెల్లించాలి మరియు ఆ విషయంలో బ్యాంకును పూర్తిగా నిరపాయస్థితిలో ఉంచాలి.

12.39 పైన చెప్పబడినది ఏది ఎలా ఉన్నప్పటికిన్నీ, బ్యాంకు కేవలం ఎంచుకున్న కొద్దిమంది కార్డ్‌మెంబర్లకు కొన్ని విలువ-ఆధారిత ప్రోగ్రాములను కూడా అందజేస్తుంది. సదరు ప్రోగ్రాములు నిర్దిష్ట షరతులు మరియు నిబంధనలకు లోబడి ఉంటాయనీ మరియు ఎంపిక చేసిన కొంతమంది కస్టమర్లకు బ్యాంకుచే తన స్వంత విచక్షణ మేరకు విలువ-ఆధారిత ప్రయోజనాలు అందించబడతాయనీ స్పష్టం చేయబడింది.

## 13. 24 గంటల కస్టమర్ సర్వీస్

13.1 టెలిఫోన్ పైన సూచనలను ఇవ్వడం ద్వారా సమాచారాన్ని ప్రాప్యత చేసుకోవడానికి మరియు వారి కార్డు ఖాతాలో లావాదేవీలను సుగమం చేయడానికై, కార్డ్‌మెంబర్ కి బ్యాంకు సమాచారం మరియు సౌకర్యాన్ని అందజేస్తుంది. బ్యాంక్ దీనిని మాన్యువల్ గా గానీ లేదా ఒక ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా గానీ స్వీకరించవచ్చు. అయినప్పటికీ, బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, టెలిఫోన్ మీద ఇవ్వగలిగిన/చేపట్టగలిగిన సమాచారం/లావాదేవీ యొక్క స్వభావాన్ని నిర్ణయించవచ్చు. అభ్యర్థనను ప్రక్రియ జరపడానికి ముందు కార్డ్‌మెంబర్ యొక్క గుర్తింపును అధీకరణ చేసే హక్కును కూడా బ్యాంక్ కలిగి ఉంటుంది.

13.2 అటువంటి సూచనలపై బ్యాంకు చిత్తశుద్ధితో వ్యవహరించినందు వల్ల తాము బ్యాంకును బాధ్యులుగా చేయబోమని కార్డ్‌మెంబర్ అంగీకరించాలి.

13.3 బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు అట్టి సూచనలను టేప్ చేయవచ్చు లేదా రికార్డు చేయవచ్చు మరియు ఏవైనా తదుపరి వ్యవహారాలలో సాక్ష్యంగా అట్టి టెలిఫోనిక్ సూచనల వ్రాతలపై ఆధారపడవచ్చు.

13.4 కార్డ్‌మెంబర్ అభ్యర్థన మేరకు బ్యాంకు ప్రైవేట్ లేదా గోప్యమైన స్వభావం కలిగిన కార్డు ఖాతాకు సంబంధించిన ఆర్థిక సమాచారాన్ని ఇ-మెయిల్ ద్వారా (బ్యాంకుతో రిజిస్టర్ చేయబడిన ఇ-మెయిల్ పైన) పంపవచ్చు మరియు అట్టి సమాచారము గనక ఏదైనా మూడవ పక్షానికి తెలిస్తే అందుకు వారు బ్యాంకును ఏ విధంగానూ బాధ్యులను చేయబోరు.

13.5 అటువంటి సూచనలను అనుసరించడంలో, బ్యాంక్ అత్యుత్తమ ప్రయత్నం ప్రాతిపదికన అలా చేస్తుంది మరియు బ్యాంక్ వైపు నుండి ఆలస్యం లేదా అసమర్థత కారణంగా వెంటనే పనిచేసే బాధ్యత కలిగి ఉండదు లేదా వారి సూచనలలో దేనిపైనైనా చర్య తీసుకోదు.

13.6 సూచనలు ప్రశస్తమైనవి కాదని నమ్మడానికి లేదా సదుపాయాన్ని ఉపసంహరించుకోవడానికి లేదా నిలిపివేడానికి బ్యాంకుకు కారణాలు ఉన్నట్లయితే అటువంటి సూచనలను చేపట్టకూడదనే హక్కును బ్యాంక్ కలిగి ఉంటుంది.

13.7 బ్యాంకుచే చేపట్టబడే ఏదైనా లావాదేవీకి సంబంధించిన విపులీకరణలు లేదా వివరాలలో అవకతవకలు ఉన్న పక్షములో, బ్యాంక్ నుండి సలహాను అందుకున్న ముప్పై (30) రోజుల లోపున కార్డ్‌మెంబర్ ఆ అవకతవకను బ్యాంకుకు తెలియజేయవలసి ఉంటుంది. ఏదైనా ప్రశ్నకు పరిష్కార తీర్మానముగా బ్యాంకుచే ఇవ్వబడిన ప్రతిస్పందన గనక కార్డ్‌మెంబర్‌ను సంతృప్తి పరచని పక్షంలో, కార్డ్‌మెంబర్, బ్యాంక్ యొక్క అందుబాటులోని ఎస్కలేషన్ పద్ధతి లోపున లేదా బాహ్య ఫోరమ్ అనగా, బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కి విషయాన్ని తెలియబరచే అవకాశాన్ని కలిగి ఉంటారు. కార్డ్‌మెంబర్ అసభ్యకరమైన మరియు అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించడం ఆమోదయోగ్యం కాదు మరియు ఒకవేళ అలాంటి సందర్భాలను గమనించినట్లయితే, సంబంధాన్ని రద్దు చేసుకోవడంతో సహా అవసరమైన చర్యను బ్యాంక్ ప్రారంభించవచ్చు.

13.8 సదరు సదుపాయాన్ని అందిస్తున్న బ్యాంకును పరిగణన లోనికి తీసుకుంటూ, కార్డ్‌మెంబర్ ఇందుమూలముగా ఈ సదుపాయం యొక్క పర్యవసానంగా లేదా దానిని ఉపయోగించడం వల్ల కలిగే అన్ని చర్యలు, క్లెయిములు, డిమాండ్లు, ప్రొసీడింగ్‌లు, నష్టాలు, డ్యామేజీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలపై బ్యాంకుకు నష్టపరిహారం ఇస్తారు మరియు బ్యాంకు నష్టపడకుండా చేస్తారు.

## 14. ఇంటర్నెట్ బ్యాంకింగ్

14.1 ఏదైనా ఇంటర్నెట్ లావాదేవీ చేస్తున్నప్పుడు, ఏదైనా విదేశీ మారక ద్రవ్య రాకను వారు విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టము, 1999, సమాచార సాంకేతికతా చట్టము, 2000 మరియు కాలానుగుణంగా ఎప్పటికప్పుడు వర్తించే ఏవైనా నియమాలు, నిబంధనలు, నోటిఫికేషన్లతో సహా వర్తించే ఇతర చట్టాల ప్రకారం మాత్రమే చేపట్టవలసి ఉంటుందని కార్డ్‌మెంబర్ అంగీకరించాలి. ఏ వ్యక్తిచే అయినా ఖాతా సమాచారాన్ని అనధికారికంగా మరియు చట్టవిరుద్ధంగా ఉపయోగించబడటం నుండి రక్షించడానికి బ్యాంక్, తన స్వంత విచక్షణ మేరకు, కార్డ్‌మెంబర్ చే చేయబడే కొన్ని ఇంటర్నెట్ లావాదేవీలను తిరస్కరించవచ్చు. ఈ సదుపాయమును ఉపయోగించుకోవడానికి కార్డ్‌మెంబర్ కి ఒక నిర్దిష్ట వ్యక్తిగత గుర్తింపు సంఖ్య (పిన్) కూడా ఇవ్వబడవచ్చు.

14.2 ఈ సదుపాయమును ఉపయోగించుకోవడానికి కార్డ్‌మెంబర్ కి ఒక నిర్దిష్ట వ్యక్తిగత గుర్తింపు సంఖ్య (పిన్) కూడా ఇవ్వబడవచ్చు. సదరు సంఖ్యను సురక్షితంగా ఉంచుకోవడానికి కార్డ్‌మెంబర్ స్వయంగా బాధ్యత కలిగి ఉంటారు మరియు సదరు నంబరును ఏ ఒక్క వ్యక్తికీ తెలియజేయరు లేదా వెల్లడించరు.

14.3 భారత ప్రభుత్వముచే నిషేధించబడిన మరియు చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించబడిన గేమింగ్ మరియు అశ్లీలత సంబంధిత వెబ్‌సైట్‌లను సందర్శించడానికి గాను కార్డు/కార్డు నంబర్‌ను ఉపయోగించకూడదని కార్డ్‌మెంబర్ అంగీకరించాలి. అలా ఉపయోగించడం ద్వారా, వారిపై తీసుకోబడే ఏవైనా చట్టబద్ధమైన చర్యలకు వారే బాధ్యులై ఉంటారు మరియు అందుకు బ్యాంకు ఏ విధంగానూ బాధ్యత వహించబోదు.

14.4 వెబ్‌సైట్ల మీద ఉండే సమాచార సామాగ్రి మార్పు చేర్పులకు లోబడి ఉంటుంది. బ్యాంక్ యొక్క సిస్టమ్ లోనికి ప్రవేశించడం, పాస్‌వర్డ్ దుర్వినియోగం చేయడం లేదా వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఏదైనా సమాచారాన్ని దుర్వినియోగం చేయడంతో సహా వాటికే పరిమితం కాకుండా బ్యాంక్ వెబ్‌సైట్‌ని అనధికారికంగా ఉపయోగించడం ఖచ్చితంగా నిషేధించబడ్డాయి. అలా చేయడం ద్వారా, సమాచార సాంకేతికతా చట్టం, 2000 మరియు ఆ సమయానికి వర్తించే ఇతర చట్టాల ప్రకారం తీసుకోబడే చట్టపరమైన చర్యలకు కార్డ్‌మెంబర్ బాధ్యత వహించాల్సి ఉంటుంది.

14.5 ఇంటర్నెట్ బ్యాంకింగ్ సదుపాయమును అందజేస్తున్న బ్యాంకును పరిగణన లోనికి తీసుకుంటూ. కార్డ్‌మెంబర్ ఇందుమూలముగా ఈ సదుపాయం యొక్క పర్యవసానంగా లేదా దానిని ఉపయోగించడం వల్ల కలిగే అన్ని చర్యలు, క్లెయిములు, డిమాండ్లు, ప్రొసీడింగ్‌లు, నష్టాలు, డ్యామేజీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలపై బ్యాంకుకు నష్టపరిహారం ఇస్తారు మరియు బ్యాంకు నష్టపడకుండా చేస్తారు.

14.6 బ్యాంకు ఎటువంటి కారణంతో నైనా లేదా కారణం చెప్పకుండా, లేదా ఏది ఏమైనా ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే ఎవరైనా వాడుకదారు యొక్క ప్రాప్యతను నిలిపివేయడానికి బ్యాంకు హక్కును కలిగి ఉంటుంది.

## 15. ఒక్క సమయపు పాస్‌వర్డ్ (''ఓటిపి'') షరతులు మరియు నిబంధనలు

15.1 ఓటిపి అనేది SMS ద్వారా బ్యాంక్ యొక్క సిస్టమ్ లో ఉన్న మొబైల్ ఫోన్ నంబరుకు పంపించబడే ఒక్క సమయపు పాస్‌వర్డ్. ఇంటర్నెట్ ద్వారా లేదా మొబైల్ బ్యాంకింగ్ ద్వారా క్రెడిట్ కార్డును ఉపయోగించి లావాదేవీ జరుపుకోవడానికి ఓటిపి అనేది అవసరము. క్రెడిట్ కార్డ్ ఇవ్వబడని చోట లావాదేవీల కోసం అంటే ఇంటర్నెట్, ఐవిఆర్ మొదలైన వాటి ద్వారా నిర్వహించబడే లావాదేవీల కోసం ఓటిపి ఉత్పన్నం చేయబడుతుంది, మరియు అది దాని ఉత్పన్న సమయం నుండి 15 నిమిషాల వ్యవధి వరకు మాత్రమే చెల్లుబాటులో ఉంటుంది.

15.2 మొబైల్ ఫోన్ సేవా ప్రదాత(లు) మరియు బ్యాంక్ నియంత్రణలో లేని ఇతర కారకాంశాలపై ప్రభావం చూపే కారకాంశము(ల)చే ఏదైనా ఓటిపి స్వీకారం ఆలస్యం కావచ్చునని లేదా నివారించబడవచ్చునని కార్డ్‌మెంబర్ ఒప్పుకుంటున్నారు మరియు అంగీకరిస్తున్నారు. బ్యాంకు, ఓటిపి యొక్క డెలివరీకి గ్యారంటీని ఇవ్వదు. కార్డ్‌మెంబర్ బ్యాంకును, దాని డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు మరియు ఏజెంట్లను, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, పూర్తిగా లేదా పాక్షికంగా ఉత్పన్నమయ్యే అటార్నీ ఫీజులతో సహా, సంభవించే ఏవైనా మరియు ఈ క్రింది అన్ని నష్టాలు లేదా డ్యామేజీల నుండి స్వేచ్ఛగా మరియు హాని రహితంగా ఉంచడానికి అంగీకరిస్తున్నారు:

a) ఓటిపి డెలివరీ కాకపోవడం, ఆలస్యంగా డెలివరీ కావడం , లేదా తప్పు దిశగా డెలివరీ కావడం;

b) దాని ఫలితంగా బ్యాంక్ క్రెడిట్ కార్డుపై లావాదేవీలు చేయడంలో వైఫల్యం లేదా అసమర్థత; మరియు

c) ఓటిపి యొక్క ఏదైనా దుర్వినియోగం, అనధికారిక వినియోగం, నష్టం లేదా దొంగతనం కారణంగా అనుభవించిన ఏదైనా నష్టం లేదా డ్యామేజ్.14.3 ఏ సమయంలోనైనా దాని ఏకైక మరియు సంపూర్ణ విచక్షణతో మరియు ఎప్పటికప్పుడు నిర్దేశించబడిన విధంగా ఓటిపి యొక్క రక్షణకు సంబంధించిన అన్ని ఆవశ్యకతలు, సూచనలు మరియు స్పెసిఫికేషన్లతో కార్డ్‌మెంబర్ సమ్మతి వహిస్తారు. పైన చెప్పబడిన సాధారణత్వానికి ఎటువంటి పక్షపాతం లేకుండా, కార్డ్‌మెంబర్ ఓటిపిని ఉపయోగించడానికి మరొక వ్యక్తిని ఏ సమయంలోనూ అనుమతించరు లేదా అందుకు వీలు కల్పించరు.

15.3 ఓటిపిని గోప్యంగా ఉంచుకోవడానికి కార్డ్‌మెంబర్ బాధ్యత వహిస్తారు. కార్డ్‌మెంబర్ ఓటిపి ని ఏ ఇతర పక్షానికి బహిర్గతం చేయరు మరియు ఓటిపి మరియు/లేదా పాస్‌వర్డ్/లు ఏ ఇతర పక్షముచే/వారికి వెల్లడి కాకుండా నివారించడానికి అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటారు. ఓటిపి ని అదేవిధంగా మొబైల్ ఫోన్ లేదా ఓటిపి అందుకోబడిన పరికరం యొక్క భద్రతను నిర్ధారించడం మరియు అనధికారిక వాడకం నుండి వీటిని రక్షించడానికి కార్డ్‌మెంబర్ పూర్తి బాధ్యత వహిస్తారు.

15.4 ఓటిపి ని ఉపయోగించి చేసిన లావాదేవీలన్నింటికీ కార్డ్‌మెంబర్ పూర్తి బాధ్యత వహిస్తారు.

15.5 ఈ క్రిందివి జరిగితే కార్డ్‌మెంబర్ వెంటనే 24-గంటల కస్టమర్ సర్వీస్‌కు కాల్ చేయడం ద్వారా బ్యాంకుకు తెలియజేయాలి:

a) బ్యాంకుతో రిజిస్టర్ చేయబడి ఉన్న ఏదైనా నంబర్ లేదా పరికరం పోగొట్టుకుపోయినట్లయితే లేదా దొంగిలించబడినట్లయితే లేదా ఉద్దేశించిన విధంగా పని చేయడంలో విఫలమైతే,

b) ఏదైనా ఓటిపి యొక్క భద్రత లేదా గోప్యత రాజీపడిందని లేదా ఏదైనా ఓటిపిని అనధికారికంగా ఉపయోగించినట్లు అనుమానించడానికి కార్డ్‌మెంబర్‌కు ఏదైనా తెలిసి ఉంటే లేదా అందుకు కారణం ఉంటే, లేదా

c) ఆయా ఉదంతమును బట్టి, ఓటిపి ఉత్పన్నం మరియు/లేదా స్వీకారం కోసం కార్డ్‌మెంబర్ ఉపయోగించినట్టి ఏదైనా మొబైల్ ఫోన్ లేదా ఇతర పరికరానికి (ఆయా ఉదంతమును బట్టి) ఏదైనా నష్టం, మార్పిడి మరియు/లేదా నంబర్ మార్పు జరిగి ఉంటే. ఇంతకు మునుపు పైన చెప్పిన వాటిలో దేనితోనైనా సమ్మతి వహించడంలో ఏదైనా వైఫల్యం వల్ల లేదా దానికి సంబంధించి ఉత్పన్నమయ్యే అన్ని నష్టాలు మరియు పర్యవసానాలకు కార్డ్‌మెంబర్ పూర్తిగా బాధ్యత వహిస్తారు మరియు అందుకు బాధ్యులుగా ఉంటారు. కార్డ్‌మెంబర్ నిర్లక్ష్యం కారణంగా ఓటిపి వల్ల జరిగే నష్టం, దొంగతనం లేదా దుర్వినియోగం కారణంగా ఉత్పన్నమయ్యే నష్టబాధ్యత కార్డ్‌మెంబర్ చే భరించబడుతుంది మరియు అది క్రెడిట్ కార్డ్ రద్దుకు దారితీయవచ్చు.

15.6 ఓటిపి దుర్వినియోగం చేయబడిందని లేదా సరైన అధీకరణ లేకుండా ఉపయోగించబడుతున్నదని గనక కార్డ్ మెంబర్ విశ్వసిస్తే, అట్టి ఏవైనా లావాదేవీలను తిరస్కరించే హక్కు కార్డ్ మెంబర్ కి ఉంటుంది.

15.7 వాడకమును గమనించకుండానే కాలానుగుణంగా ఎప్పటికప్పుడు బ్యాంక్ తన స్వంత మరియు సంపూర్ణ విచక్షణతో ఓటిపి ని రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటుంది, లేదా ఏ కారణం చెప్పకుండానే దాని స్థానాంతరం లేదా మార్పుచేర్పులు చేయాల్సిన అవసరం కలగవచ్చు కాబట్టి దాని ఫలితంగా జరిగిన ఎటువంటి నష్టం లేదా డ్యామేజీకి బ్యాంకు బాధ్యత వహించదు.

## 16. బదిలీ మరియు చెల్లింపు

బదిలీ మరియు చెల్లింపు షరతులు మరియు నిబంధనలను వెబ్‌సైట్ www.rblbank.com పైన చూడండి

## 17. తృతీయ పక్షము/ సేవా ప్రదాత యొక్క నియామకం

17.1 ఇతర ఆర్‌బిఎల్ బ్యాంక్ అనుబంధ సంస్థలు/శాఖలు/సబ్సిడరీలు/బ్యాంకులు/ఆర్థిక సంస్థలు/క్రెడిట్ బ్యూరోలు/ఏజెన్సీలు/నియంత్రణా అధికార యంత్రాంగాలు/ చట్టబద్ధమైన సంస్థలు/పన్ను అధికారులు/ సమాచార బ్యూరోలు/ బిఎఫ్ఎల్/ సదరు సమాచారం/డేటాను ఉపయోగించడం లేదా ప్రాసెస్ చేయడం లేదా ప్రాసెస్ చేయబడిన వాటిని అందించడం కోసం అవసరమైన లేదా సముచితమైనదిగా ఆర్‌బిఎల్ బ్యాంక్ భావించే అట్టి ఇతర వ్యక్తులకు అతని/ఆమె దరఖాస్తుకు సంబంధించిన మొత్తం సమాచారం, డేటా లేదా డాక్యుమెంట్లను ఆర్‌బిఎల్ బ్యాంక్, దాని అనుబంధ సంస్థలకు మార్చుకోవడానికి, పంచుకోవడానికి లేదా భాగస్వామ్యానికి కార్డ్‌మెంబర్ ఒప్పుకొని మరియు అధికారం ఇస్తున్నారు, ప్రక్రియ జరపబడిన అట్టి సమాచారం/లావాదేవీ డేటా/దాని ఉత్పత్తులు మరియు ఈ సమాచారం ఉపయోగించినందుకు RBL బ్యాంకును బాధ్యత వహించనీయరు. అయినప్పటికీ, తృతీయ పక్షం యొక్క చర్యలు లేదా పొరపాట్ల వల్ల ఉత్పన్నమయ్యే ఏవైనా పర్యవసానాలకు బ్యాంక్ బాధ్యత వహించదు. అటువంటి తృతీయ పక్షాల సేవా ప్రదాతకు సేకరణ కోసం చేసిన చెల్లింపులు అన్నీ, నిలిచిపోయిన బకాయిలు/మొత్తాలను వసూలు చేయడానికి బ్యాంక్ చేసే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు కార్డ్‌మెంబర్ యొక్క బాధ్యత మీదనే అతని ఖాతా నుండి తీసుకోబడతాయి. బకాయిల వసూలు, చట్టపరమైన ఖర్చులు మరియు వడ్డీతో కూడిన విచక్షణ మొత్తాలకు సంబంధించిన అన్ని ఖర్చులకు కార్డ్‌మెంబర్ బాధ్యత వహిస్తారు, ఎవరైనా ఏజెంటుకు విషయాన్ని తెలియజేయడం లేదా చెల్లింపు జరిగేలా చూడటం కోసం చట్టాన్ని ఆశ్రయించడం అవసరం కావచ్చు.

17.2 కార్డ్ మెంబర్ గనక ఏదేని ఆర్థిక సహాయం/ సౌకర్యాలు/ ఆర్థిక/ క్రెడిట్ సౌకర్యము యొక్క అసలు మొత్తము లేదా దానిపై బాకీ ఉన్న వడ్డీ/ఛార్జీల చెల్లింపు లేదా వాపసు చెల్లింపులో వైఫల్యానికి పాల్పడిన పక్షములో, ఆర్‌బిఎల్ బ్యాంక్ మరియు/ లేదా భారతీయ రిజర్వు బ్యాంకు వైఫల్యం యొక్క వివరాలను మరియు కార్డ్ మెంబర్ / లేదా వారి డైరెక్టర్లు/ భాగస్థులు/ యాడ్-ఆన్ కార్డుదారుల పేర్లను వర్తింపును బట్టి, వైఫల్యదారులుగా ఆర్‌బిఎల్ బ్యాంక్ లేదా భారతీయ రిజర్వు బ్యాంకు తమ సంపూర్ణ విచక్షణపై తగినదిగా భావించిన తీరులో మరియు అట్టి మాధ్యమం ద్వారా వెల్లడి చేయడానికి లేదా ప్రచురించడానికి నిర్హేతుకమైన హక్కును కలిగి ఉంటాయి. క్రెడిట్ సమాచార కంపెనీల (నియంత్రణ) చట్టము, 2005 ప్రకారం కార్డ్ మెంబర్ యొక్క గడచిన రోజుల క్రెడిట్ చరిత్ర/తిరిగి చెల్లింపు రికార్డు మరియు/లేదా గడువు తీరిన రోజుల స్థితికి సంబంధించిన సమాచారమును ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ సమాచార బ్యూరోకు వెల్లడి చేస్తుంది. క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు యొక్క స్వీకారం అనేది కార్డ్ మెంబర్ క్రెడిట్ యోగ్యత యొక్క ప్రతికూల నివేదికలు లేకపోవడంపై ఆధారపడి ఉంటుంది. కార్డ్ ఖాతాలో జరిగిన ఏవైనా అపరాధాలను, కార్డు ద్వారా లేదా ఇతరత్రా కార్డ్ మెంబర్ యొక్క క్రెడిట్ సదుపాయం యొక్క ఉపసంహరణను ఆర్‌బిఎల్ బ్యాంక్ ఇతర బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలకు తెలియజేయవచ్చు. అందుకోబడిన ప్రతికూల రిపోర్టుల ఆధారంగా (కార్డ్ మెంబర్ లేదా అతని/ఆమె యొక్క కుటుంబ సభ్యుల క్రెడిట్ యోగ్యతకు సంబంధించి), ఆర్‌బిఎల్ బ్యాంక్, వ్రాతపూర్వకంగా 15 రోజుల ముందస్తు నోటీసు ఇచ్చిన తర్వాత, క్రెడిట్ కార్డును రద్దు చేయవచ్చు, ఆ మీదట కార్డు ఖాతాలోని మొత్తం నిల్వ సొమ్ము అదే విధంగా కార్డు యొక్క వాడకం ద్వారా కలిగే ఏవేని తదుపరి ఛార్జీలు, కార్డు ఖాతాకు ఇంకా బిల్లు చేయబడనప్పటికీ, వెంటనే కార్డ్ మెంబర్ చే చెల్లించదగినవిగా అవుతాయి. ఆర్థిక సహాయం ఎక్కడి నుండి అందుకోబడింది లేదా సమాచారం వెల్లడించబడిన బ్యాంకు ఏది లేదా ఆర్థిక ప్రతిపత్తి యొక్క పేరును కార్డ్ మెంబర్ కు వెల్లడి చేసే కర్తవ్యబాధ్యత ఆర్‌బిఎల్ బ్యాంక్ కు ఉండదు.

## 18. క్రెడిట్ కార్డు తిరిగి జారీ చేయడం మరియు మార్పిడి చేయడం

18.1 ఒకవేళ కార్డు లోపభూయిష్టమైనా/పాడైపోయినా, రూపు మారినా, పోగొట్టుకుపోయినా లేదా దొంగిలించబడినా, కార్డ్‌మెంబర్, బ్యాంక్ బ్రాంచ్‌లలో దేనియందైనా క్రెడిట్ కార్డు మరొకటిని ఇవ్వమని అడగవచ్చు లేదా కస్టమర్ సర్వీస్ 24 గంటల టోల్ ఫ్రీ నంబర్ 1800 121 9050 పైన మీ అభ్యర్థనను దాఖలు చేయవచ్చు. అట్టి రీప్లేస్‌మెంట్ క్రెడిట్ కార్డులు అన్నీ రీప్లేస్‌మెంట్ చేసి ఇవ్వబడే సమయంలో బ్యాంక్ విచక్షణ మేరకు ఆ సమయానికి ఉన్నట్టి ఛార్జీలపై అందించబడతాయి. దెబ్బతిని పాడైపోయిన కార్డును ఉపయోగించకూడదు మరియు మాగ్నెటిక్ స్ట్రిప్‌పై ఐమూలగా కత్తిరించి వెంటనే బ్యాంకుకు తిరిగి ఇచ్చివేయాలి. అలాగే, దయచేసి చిప్‌ను రెండు ముక్కలుగా కత్తిరించి, క్రెడిట్ కార్డుపై ఉన్న చిప్‌ను (ఏదైనా ఉంటే) నాశనం చేయండి.

## 19. చిరునామా మరియు టెలిఫోన్ నంబరు మార్పు

19.1 కార్డ్‌మెంబర్ తన చిరునామా మరియు/లేదా టెలిఫోన్ నంబరులో ఏదైనా మార్పు జరిగినచో దానిని వ్రాతపూర్వకంగా లేదా టెలిఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు బ్యాంక్ వారికి తెలియజేసిన చిరునామాపై లేదా హోదా కల్పించబడిన కస్టమర్ సర్వీస్ సెంటర్ యందు సకాలములో బ్యాంకుకు తెలియజేయాలి. చిరునామాలో జరిగిన మార్పు కోసం ఏదైనా అభ్యర్థన చేస్తే, అది స్వీయ-ధృవీకృత చిరునామా ఋజువుతో జతపరచి ఉండాలి.

## 20. నష్టబాధ్యత మినహాయింపు

20.1 ముందుకు వెళ్ళడానికి ఎటువంటి పక్షపాతము లేకుండా, ఈ క్రింది వాటి వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగిన ఏదైనా కోల్పోత లేదా నష్టము పట్ల బ్యాంక్ ఏది ఏమైనా కార్డుదారుకు ఎటువంటి నష్టబాధ్యత క్రిందనూ ఉండదు

a) సరఫరా చేయబడిన వస్తువులు లేదా సేవలలో ఏదైనా లోపము,

b) ఒక కార్డును తీసుకోవడానికి లేదా స్వీకరించడానికి ఎవరైనా వ్యక్తి యొక్క నిరాకరణ

c) ఏదైనా ఎలెక్ట్రానిక్ టెర్మినల్ పనిచేయకపోవడం,

d) కార్డ్ మెంబర్ కాకుండా ఇతర వ్యక్తి లావాదేవీ సూచన ఇవ్వడం

e) కార్డును తిరిగి ఇవ్వమని కోరుతూ ఎవరైనా వ్యక్తిచే చేయబడిన ఏదైనా స్టేట్మెంట్ లేదా ఎవరైనా వ్యక్తితో కలిసి చేయబడిన ఏదైనా చర్య,

f) బ్యాంక్ ఆవరణము వద్ద బ్యాంక్ యొక్క హోదా పొందిన ఉద్యోగులు కాకుండా ఇతరత్రా మరెవరికైనా కార్డుమెంబర్ కార్డును అప్పగించుట.

g) కార్డు పైన పైకి కనిపించేలా ముద్రించబడిన గడువు తేదీ ముగిసే ముందుగా కార్డును తిరిగి అప్పగించాల్సిందిగా కోరడానికి మరియు సమీకరించుకోవడానికి, అట్టి డిమాండ్ మరియు తిరిగి అప్పగింత బ్యాంక్ లేదా మరెవరైనా వ్యక్తి లేదా కంప్యూటర్ టెర్మినల్ చే చేయబడినా మరియు/లేదా సమీకరించుకోబడినా ఆ హక్కును బ్యాంక్ ఉపయోగించుకొనుట.

h) ఏదైనా కార్డు లేదా కార్డు ఖాతాను రద్దు చేయడానికి బ్యాంక్ తన హక్కును చెలాయించుట, లేదా

i) కార్డును తిరిగి స్వాధీనం చేసుకోవడం వల్ల కార్డుదారు యొక్క పరపతి, గుణగణాలు మరియు ప్రతిష్టకు ఆరోపించబడిన ఏదైనా హాని మరియు/లేదా కార్డును తిరిగి అప్పగించడానికి ఏదైనా అభ్యర్థన లేదా దానిని స్వీకరించడానికి లేదా తీసుకోవడానికి సర్వీస్ వ్యవస్థాపన/ మెయిల్ ఆర్డర్ వ్యవస్థాపన యొక్క తిరస్కరణ

j) బ్యాంక్ చే వెల్లడించబడిన ఏవైనా వివరాలలో ఏదైనా తప్పు ప్రకటన, తప్పుగా సూచించడం, లోపం లేదా నిర్లక్ష్యం. బ్యాంక్ చే గానీ లేదా బ్యాంక్ తరఫున పనిచేస్తున్న ఎవరైనా వ్యక్తిచే కానీ కార్డుమెంబరు నుండి బాకీ పడి ఉన్న మొత్తాలను పరిష్కరణ చేయాల్సిందిగా ఒక డిమాండు లేదా క్లెయిము చేసిన పక్షములో, అట్టి డిమాండు లేదా క్లెయిము పరువు నష్టం కలిగించే చర్యగా గానీ లేదా కార్డుమెంబర్ పట్ల పక్షపాతంగా గానీ లేదా అతని గుణగణాలను కించపరచే చర్యగా గానీ ఏ తీరులోనూ ఉండదనీ కార్డుమెంబర్ అంగీకరించాలి మరియు తెలియబరచాలి.

## 21. క్రాస్ డిఫాల్ట్

21.1 కార్డ్మెంబర్ ఒప్పందం కింద బాధ్యతలను నిర్వర్తించడంలో ఏదైనా వైఫల్యం జరిగితే కార్డ్మెంబర్ ఒప్పందం క్రింద డిఫాల్ట్గా భావించబడుతుందనీ మరియు క్రెడిట్ కార్డు సదుపాయాన్ని రద్దు చేసే హక్కుతో సహా సదరు ఒప్పందం ప్రకారం ఏదైనా లేదా అన్ని హక్కులనూ చెలాయించే హక్కును బ్యాంక్ కలిగి ఉంటుందనీ కార్డ్మెంబర్ అంగీకరిస్తున్నారు.

21.2 కార్డ్మెంబర్కి బ్యాంకుచే పొడిగించబడిన ఏదైనా ఇతర ఋణం/ఆర్థిక క్రెడిట్ సదుపాయానికి సంబంధించి డిఫాల్ట్ అయిన సందర్భంలో క్రెడిట్ కార్డు సదుపాయాన్ని రద్దు చేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని కార్డ్మెంబర్ ఒప్పుకుంటున్నారు.

## 22. నెట్వర్క్ భాగస్వామి (మాస్టర్కార్డ్/వీసా/రూపే) చే అందజేయబడే సేవలు

22.1 నెట్వర్క్ భాగస్వామి (మాస్టర్కార్డ్/వీసా/రూపే) ద్వారా కార్డ్మెంబర్కి కొన్ని అత్యవసర సేవలు అందజేయబడతాయి, అటువంటి సేవలు నెట్ వర్క్ భాగస్వామి ద్వారా తృతీయ పక్షపు ఏజెంట్లచే అందజేయబడతాయి. నెట్వర్క్ భాగస్వామిచే/ద్వారా అందజేయబడే అత్యవసర సేవలను పొందడంలో జరిగే ఖర్చుకు కార్డ్మెంబర్ బాధ్యత వహిస్తారు.

22.2 నెట్వర్క్ భాగస్వామి (మాస్టర్కార్డ్/వీసా/రూపే) చే అత్యుత్తమ ప్రయత్నం ప్రాతిపదికన సహాయత అందజేయబడుతుంది.

22.3 నెట్వర్క్ భాగస్వామి (మాస్టర్కార్డ్/వీసా/రూపే) చే అందించబడిన సేవల ఏర్పాటు లేదా వాడకానికి సంబంధించిన బాధ్యతను భారతదేశంలోని లేదా ప్రపంచంలో ఎక్కడైనా బ్యాంక్ స్వీకరించదు.

## 23. బీమా ప్రయోజనాలు

ఈ షరతులు మరియు నిబంధనల ఉద్దేశ్యం కోసం, సంబంధిత బీమా కంపెనీ బీమా వర్తింపు/సదుపాయాలను అందించడం ద్వారా నిర్దేశించబడిన షరతులు మరియు నిబంధనలకు అదనంగా, ఈ క్రింది షరతులు మరియు నిబంధనలు అటువంటి బీమా వర్తింపును శాసిస్తాయి:

23.1 బీమా వర్తింపులు కార్డు నుండి కార్డుకు మారుతుంటాయి. నిర్దిష్ట ఆర్బిఎల్ బ్యాంక్ కార్డు/సహ-బ్రాండెడ్ కార్డు క్రింద కార్డ్మెంబర్కి అందజేయబడిన నిర్దిష్ట ప్రోత్సాహక బీమా వర్తింపును అతను/ఆమె పరిశీలించి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని కార్డ్మెంబర్ అర్థం చేసుకుంటారు.

23.2 ఏదైనా కార్డుపై అందజేయబడిన ఏవైనా ప్రోత్సాహక బీమా వర్తింపులు /సదుపాయాలు, ఏవైనా ఉంటే, అవి ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ నిర్దిష్ట కేటగరీ/రకం కార్డు కోసం అందుబాటులో ఉండకపోవచ్చునని కార్డ్మెంబర్ ప్రత్యేకించి అర్థం చేసుకుంటారు.

23.3 Iబీమా వర్తింపులు బ్యాంకుచే అందజేయబడవు. సంబంధిత బీమా కంపెనీచే జారీ చేయబడిన పాలసీల ప్రకారం మినహాయింపులు/పరిమితులు మరియు క్లెయిమ్ ప్రక్రియ వర్తిస్తాయి. అందించబడిన ఏదైనా భీమా వర్తింపు యొక్క వాస్తవ పరిస్థితి కారణంగా, అట్టి బీమా వర్తింపు కొరకు కార్డ్మెంబర్ ప్రీమియమును చెల్లించినా లేదా చెల్లించకపోయినా, ఆర్బిఎల్ బ్యాంక్ ఏ విధంగానూ, ఏది ఏమైనా సరే ఎటువంటి బాధ్యతనూ వహించబోదని కార్డ్మెంబర్ ప్రత్యేకంగా అంగీకరించి తెలియజేస్తున్నారు.

అట్టి బీమా సంబంధిత క్లెయిములు/విషయాలన్నింటికీ సంబంధిత బీమా కంపెనీ మాత్రమే బాధ్యత వహిస్తుందనీ మరియు అటువంటి బీమా వర్తింపుకు సంబంధించి లేదా ఆ విషయంగా ఉత్పన్నమయ్యే ఏదైనా విషయానికి, అట్టి బీమా వర్తింపులో ఏదైనా లోపం లేదా కొరత, పరిహారం వసూలు చేసుకోవడం లేదా చెల్లింపు, క్లెయిముల ప్రాసెసింగ్ లేదా పరిష్కరణ లేదా ఇతరత్రా ఏది ఎలా జరిగినా కార్డ్‌మెంబర్ బ్యాంకును బాధ్యులను చేయరనీ, మరియు అట్టి విషయాలన్నింటినీ సంబంధిత బీమా కంపెనీతో నేరుగా ప్రస్తావించి పరిష్కరించుకోవాలనీ మరియు ఆర్‌బిఎల్ బ్యాంకును మినహాయించడం కోసం ఈ విషయంలో ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఎటువంటి కమ్యూనికేషన్ జరపబడదనీ కార్డ్‌మెంబర్ అంగీకరిస్తున్నారు. అయినప్పటికీ, కొన్ని నిర్దిష్ట బీమా వర్తింపుల కొరకు పైన చెప్పబడిన వాటికి నిర్దిష్ట మినహాయింపులు ఉండవచ్చు, అందులో క్లెయిమ్ డాక్యుమెంటేషన్ గురించి తెలియజేయడంలో మరియు సేకరించడంలో ఆర్‌బిఎల్ బ్యాంక్ సహాయపడవచ్చు (ఐతే కర్తవ్యబాధ్యత ఉండదు) మరియు అటువంటి బీమా వర్తింపులను విక్రయించే సమయంలో ఇవి తెలియజేయబడతాయి.

23.4 అమలులో ఉన్న సంబంధిత బీమా పాలసీ నిబంధనల ప్రకారం మాత్రమే కార్డ్‌మెంబర్‌కు అలా అందజేయబడిన బీమా కవరేజీ అందుబాటులో ఉంటుందనీ మరియు కార్డ్‌మెంబర్ తన వద్ద గల కార్డు చెల్లుబాటు అయ్యే కార్డుగా ఆర్‌బిఎల్ బ్యాంక్ కార్డ్‌మెంబర్‌గా ఉన్నంత వరకు మాత్రమే ఉంటుందనీ కార్డ్‌మెంబర్ అంగీకరిస్తారు మరియు ఏ కారణం చేతనైనా కార్డు సభ్యత్వము (తాత్కాలికంగా గానీ లేదా శాశ్వతంగా గానీ) ఉపసంహరించుకోబడినప్పుడు, అటువంటి బీమా కవరేజీ యొక్క ప్రయోజనం తనకు తానుగా మరియు కార్డు సభ్యత్వం రద్దు చేయబడిన తేదీ నుండి వాస్తవంగా అందుబాటులో ఉండదనీ ఒప్పుకుంటున్నారు. తదుపరిగా, అతని కార్డు సభ్యత్వము కొనసాగుతున్న వ్యవధిలో సైతమూ, ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ సమయములోనైనా ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే (తన స్వంత విచక్షణతో మరియు/ లేదా అందుకు సంబంధించి ఎటువంటి కారణం తెలియజేయకుండానే) అట్టి బీమా వర్తింపు యొక్క ప్రయోజనాన్ని ఎత్తివేయవచ్చు, ఉపసంహరించుకోవచ్చు లేదా రద్దు చేయవచ్చు, మరియు ఈ ప్రయోజనాన్ని కొనసాగించడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ పైన ఎటువంటి కట్టుబడి కర్తవ్యబాధ్యత ఉండబోదు అని కూడా కార్డుమెంబర్ అంగీకరిస్తున్నారు.

23.5 సంబంధిత బీమా పాలసీలో సూచించబడిన ప్రయోజనాలు కార్డ్‌మెంబర్ పొందగల గరిష్ట మొత్తంగా ఉంటాయి, సంబంధిత బీమా పాలసీల వ్యవధిలో ఏదైనా నష్టం సంభవించినప్పుడు వాటికి కార్డ్‌మెంబర్ అర్హత కల్పించబడి ఉంటారు వాటి క్రింద సంబంధిత బీమా కంపెనీచే అట్టి వర్తింపులు అందించబడతాయి.

## 24. కేటాయింపు/సెక్యూరిటైజేషన్

బ్యాంక్ నిర్ణయించే విధంగా (ఎవరైనా కొనుగోలుదారు, అసైనీ లేదా బదిలీదారు తరపున కార్డ్‌మెంబర్ పైన కొనసాగడానికి బ్యాంకుకు హక్కును కల్పించడంతో సహా) అట్టి షరతుల పైన, బ్యాంకు ఏ తీరులో నైనా (నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటు లేదా ఇతర విధంగా డ్రా చేయడంతో సహా) సంపూర్ణంగా గానీ లేదా పాక్షికంగా గానీ ఆస్తిని అమ్మడానికి, కేటాయించడానికి లేదా బదిలీ చేయడానికి సంపూర్ణంగా అర్హత కల్పించబడి ఉంటుందని కార్డ్‌మెంబర్ వ్యక్తీకరించి గుర్తిస్తున్నారు మరియు అంగీకరిస్తున్నారు, కార్డ్‌మెంబర్‌కు బ్యాంకుచే వ్రాతపూర్వక సమాచారం ఇవకుండానే లేదా కార్డ్‌మెంబర్ కి సూచించకుండానే  బ్యాంక్ ఎంపిక చేసుకున్న ఏదైనా తృతీయ పక్షానికి కార్డ్‌మెంబర్ యొక్క నిల్వబకాయిలు మరియు బకాయిలు, అసైన్‌మెంట్ లేదా బదిలీ అటువంటి తృతీయ పక్షాన్ని ఋణదాతగా లేదా బ్యాంక్‌తో జాయింట్ క్రెడిటర్‌గా అంగీకరించడానికి కట్టుబడి ఉంటారు, అయితే అటువంటి తృతీయ పక్షం తరపున దీని క్రింద అన్ని అధికారాలను చెలాయించడం కొనసాగించడానికి మరియు అటువంటి బకాయిలను చెల్లించడానికి బ్యాంక్‌కు గల హక్కు మరియు అట్టి తృతీయ పక్షానికి బకాయిలను చెల్లించడం అనేది బ్యాంకుచే నిర్ణయించబడే విధంగా ఉంటాయి. అమలు చేసే దిశగా లేదా దాని హక్కుల చెలాయింపు మరియు నిలిచిన బకాయిలు మరియు బకాయిల వసూలు కోసం బ్యాంక్ చేసే ఏవైనా ఖర్చులు కార్డ్‌మెంబర్ ఖాతాకు డెబిట్ చేయబడతాయి.

## 25. ఇతర విషయాలు

25.1 కార్డుకు సంబంధించి ఏ విషయానికి సంబంధించి అయినా కార్డ్‌మెంబర్ చేసిన ఏదైనా మౌఖిక లేదా ఎలక్టానిక్ సూచన లేదా విచారణకు ప్రతిస్పందనగా బ్యాంక్ చిత్తశుద్ధితో వ్యవహరించినప్పుడు, బ్యాంక్ యొక్క అట్టి చిత్తశుద్ధి చర్య వల్ల కార్డ్‌మెంబర్‌కు జరిగిన ఏదైనా నష్టం, నష్టబాధ్యత, ఖర్చు మొదలైన వాటిని క్లెయిమ్ చేయడానికి లేదా ఆరోపించడానికి, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బ్యాంకుపై ఆపాదించడానికి కార్డ్‌మెంబర్ అర్హత కలిగి ఉండరు, మరియు ఇందుకు సంబంధించి బ్యాంకును హానిరహితంగా ఉంచడానికి కార్డ్‌మెంబర్ అంగీకరిస్తున్నారు. 24.2 కార్డు ఖాతా పైన గల నిల్వ బకాయిలను పూర్తిగా తీర్చివేసే వరకూ ఈ కార్డ్‌మెంబర్ ఒప్పందం క్రింద కార్డ్‌మెంబర్ నష్టబాధ్యతలు విడుదల చేయబడవు.

25.2 కార్డు ఖాతాకు వేయబడి అయితే ఇంకా వసూలు చేయబడని ఛార్జీల మొత్తమును కలుపుకొని కార్డు ఖాతా పైన గల మొత్తం నిల్వబకాయిలు వెంటనే బకాయిగా అవుతాయి మరియు కార్డ్‌మెంబర్ యొక్క కార్పొరేట్ సంస్థను మూసివేయడం లేదా ప్రాథమిక కార్డ్‌మెంబర్ మరణం వంటి దివాలా, నష్టదివాలా, రద్దు మీదట అవి బ్యాంకుకు పూర్తిగా చెల్లించదగినవిగా అవుతాయి. కార్డు ఖాతా పైన ఏదైనా నిల్వ బాకీ ఉన్నట్లయితే, దానిని తీర్చడానికి ప్రాథమిక కార్డ్‌మెంబర్ ఎస్టేట్ బాధ్యత వహిస్తుంది మరియు చట్టపరమైన రుసుములు మరియు అటువంటి నిల్వ బాకీని వసూలు చేసుకోవడానికి అయ్యే ఖర్చులతో సహా అన్ని ఖర్చులపై బ్యాంకును నష్టరహితముగా ఉంచుతుంది. అటువంటి తిరిగిచెల్లింపును చేయకుండా ఉంటే, బ్యాంక్ తన ప్రస్తుత రేటు ప్రకారం ఛార్జీల షెడ్యూలులో ఇవ్వబడిన విధంగా ఫైనాన్స్ ఛార్జీలు మరియు వర్తించే ఇతర ఛార్జీలను విధించడాన్ని కొనసాగించడానికి అర్హత కలిగి ఉంటుంది.

25.3 ఏదైనా ప్రభుత్వ/నియంత్రణ సంస్థ నుండి వచ్చిన సూచనల మేరకు నిలిపివేయబడటానికి కూడా కార్డు ఖాతా బాధ్యత వహిస్తుంది. ప్రభుత్వ/నియంత్రణ సంస్థల నుండి వచ్చిన సూచనల మేరకు కార్డుపై నిల్వబకాయి ఉన్న మొత్తాలు అన్నీ ఆయా ఉదంతమును బట్టి తక్షణమే బకాయిపడినట్లుగా భావించబడతాయి మరియు బాకీ ఉన్న మొత్తాన్ని వెంటనే చెల్లించాలనే కార్డ్‌మెంబర్ యొక్క కర్తవ్యబాధ్యతల పట్ల పక్షపాతం లేకుండా అమలులో ఉన్న సంబంధిత చట్టాల ప్రకారం వాటిని వసూలు చేసుకునే హక్కు బ్యాంకుకు ఉంటుంది.

25.4 ఈ షరతులు మరియు నిబంధనలలో అన్నిటినీ లేదా దేనినైనా ఎప్పటికప్పుడు జోడించడానికి మరియు/లేదా సవరించడానికి బ్యాంక్ అర్హత కలిగి ఉంటుంది, అది కార్డ్‌మెంబర్‌కి లిఖితపూర్వకంగా తెలియజేయబడుతుంది. కార్డు ఖాతా లోని అన్ని బకాయిలు చెల్లించబడి మరియు కార్డును రద్దు చేయడం కోసం అది బ్యాంకుకు తిరిగి ఇవ్వబడితే లేదా ఏదైనా సవరణ అమలులోకి వచ్చే తేదీకి ముందు సగానికి కట్ చేసి ఇవ్వబడితే తప్ప, కార్డ్‌మెంబర్ అట్టి సవరణలకు కట్టుబడి ఉంటారు.

25.5 ఈ షరతులు మరియు నిబంధనల క్రింద కార్డ్‌మెంబర్‌కి అందుబాటులో ఉన్న ఏదైనా కొత్త లేదా ఇప్పటికే ఉన్న సదుపాయం లేదా ఫీచర్లను బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు జోడిస్తుంది.

25.6 ప్రచురించబడిన సమాచారం అంతయునూ ముద్రించబడే సమయానికి సరిగ్గా ఉన్నది మరియు సంపూర్ణంగా ఉంది. ముద్రించబడిన తర్వాత జరిగే మార్పుల కొరకు బ్యాంకు తన బాధ్యతను ఊహించజాలదు.

25.7 ఎంఐటిసి (అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు) కొరకు కార్డ్‌మెంబర్ మా వెబ్‌సైట్: www.rblbank.com ని చూడాల్సి ఉంటుంది.

## 26. స్ప్లిట్ అండ్ పే

26.1 స్ప్లిట్ అండ్ పే షరతులు మరియు నిబంధనలను వెబ్‌సైట్ www.rblbank.com పైన చూడండి

ఈజీ పే అనేది స్ప్లిట్ అండ్ పే గా రీ-బ్రాండ్ చేయబడింది

## 27. ఆఫర్లు

27.1 ఆర్‌బిఎల్ బ్యాంక్, ఎప్పటికప్పుడు సమయానుగుణంగా, వివిధ మర్చంట్ వ్యవస్థాపనల ఆఫర్లను తన కార్డ్‌మెంబర్‌లకు, కార్డును స్వాధీనపరచే సమయంలో లేదా కార్డును నెలకొల్పిన తర్వాత తెలియజేయవచ్చు. సహ-బ్రాండెడ్ అయి ఉండేవి లేదా మర్చంట్ వ్యవస్థాపనవి మాత్రమే అయి ఉండే వోచర్ల ద్వారా ఇవి కస్టమరుకు తెలియజేయబడవచ్చు.

27.2 పాల్గొంటున్న మర్చంట్ వ్యవస్థాపనల ద్వారా మాత్రమే ఈ ఆఫర్లు కార్డ్‌మెంబర్‌కు అందించబడతాయి. పాల్గొంటున్న మర్చంట్ వ్యవస్థాపనల PDF నియమాలు వర్తిస్తాయి. ఈ ఆఫర్/వోచర్ క్రింద ఆర్‌బిఎల్ బ్యాంక్ ఆఫర్ చేయడం లేదు, ఎటువంటి వారంటీని కలిగి ఉండదు మరియు కార్డ్‌మెంబర్ చే పొందబడే ఉత్పత్తి/సేవల డెలివరీ, నాణ్యత, వ్యాపార సామర్థ్యం లేదా అనుకూలతకు ప్రతినిధి కాదు.

27.3 కార్డ్‌మెంబర్ మర్చంట్ వ్యవస్థాపనతో మార్పిడి చేసుకున్న ఏదైనా సమాచారం అతని/ఆమె స్వంత దిశలోనే ఉంటుందని మరియు మర్చంట్ వ్యవస్థాపన అటువంటి సమాచారాన్ని దుర్వినియోగం చేసినందుకు అతను/ఆమె ఆర్‌బిఎల్ బ్యాంక్‌ను బాధ్యులుగా లేదా బాధ్యత వహించేలా చేయరని కార్డ్‌మెంబర్ తదుపరిగా అర్థం చేసుకుంటారు. ఈ ఆఫర్ క్రింద పొందబడే ఉత్పత్తులు/సేవల డెలివరీ, నాణ్యత, వర్తకం లేదా అనుకూలతకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే, వోచర్‌లను కార్డ్‌మెంబర్ వ్రాతపూర్వకంగా నేరుగా పాల్గొంటున్న మర్చంట్ వ్యవస్థాపనలకు తెలియజేయాలి మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ ఈ విషయంలో ఎటువంటి కమ్యూనికేషన్ కు తావు ఇవ్వదు.

27.4 ఈ ఆఫర్/వోచర్ల క్రింద పొందబడే ఉత్పత్తులు/సేవలను ఉపయోగించడం లేదా ఉపయోగించకపోవడం వల్ల కార్డ్‌మెంబర్‌కు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగిన ఏదైనా వ్యక్తిగత గాయం కారణంగా సంభవించే ఏదైనా నష్టం లేదా డ్యామేజికి ఆర్‌బిఎల్ బ్యాంక్ బాధ్యత వహించదు.

27.5 ఈ ఆఫర్లను ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే పొడిగించడానికి లేదా నిలిపివేయడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ హక్కును కలిగి ఉంటుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ సమయంలోనైనా, ముందస్తు నోటీసు లేకుండా, ఆ షరతులు మరియు నిబంధనలన్నింటినీ జోడించడానికి/ మార్పు చేయడానికి/సవరించడానికి/మార్చడానికి లేదా వైవిధ్యం చేయడానికి లేదా పూర్తిగా లేదా పాక్షికంగా, ఈ ఆఫర్ కి సమానంగా లేదా అలా కాకుండా మరొక ఆఫర్ ద్వారా భర్తీ చేయడానికి లేదా ఆఫర్‌ను పూర్తిగా ఉపసంహరించుకోవడానికి హక్కును కలిగి ఉంటుంది.

27.6 పొందబడిన ఆఫర్ కు బదులుగా ఏ రూపంలోనైనా పరిహారం/ ప్రయోజనాలు పొందడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ కార్డ్‌మెంబర్‌కు అర్హత కల్పించబడదు. ఆఫర్లను నగదు కొరకు మార్పిడి చేయబడవు లేదా రీడీమ్ చేయబడవు.

27.7 ఆఫరును అందించడానికి లేదా అంగీకరించడానికి మర్చంట్ వ్యవస్థాపన నుండి లేదా ఇతరత్రా మార్గాల ద్వారా ఏదైనా తిరస్కరణ లేదా వైఫల్యం నుండి ఉత్పన్నమయ్యే ఏదైనా నష్టం లేదా డ్యామేజ్ లేదా క్లెయిములకు, లేదా ఈ ఆఫర్ క్రింద ఏ కారణంగానైనా ఎలా అయినా ఇవ్వబడిన ప్రయోజనాలు లేదా మర్యాదలకు ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ తీరులోనూ ఏది ఏమైనా సరే, లేదా ఎలా జరిగినా సరే బాధ్యత వహించబోదు.

27.8 ఆఫరును పొందే సమయములో కార్డు ప్రస్తుతంగా మరియు మంచి స్థితిలో ఉంటే మాత్రమే ఆఫరును పొందవచ్చు

27.9 అందించబడిన సేవలో ఏ విధమైన ఏ తీరులోనైనా సేవలో లోపానికి లేదా సేవ యొక్క అసమర్థత వల్ల కార్డ్‌మెంబర్ కు జరిగిన ఏదైనా నష్టానికి అది ఎటువంటి స్వభావముదైనా సరే అందుకు ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు లేదా నష్టబాధ్యత తీసుకోబోదు

27.10 ఆఫర్ లేదా షరతులు మరియు నిబంధనలకు సంబంధించిన ఏదైనా వివాదం ముంబయిలోని కోర్టుల అధికార పరిధికి మాత్రమే లోబడి ఉంటుంది. వివాదాలు ఏవైనా ఉంటే అవి ఆర్బిట్రేషన్ మరియు కన్సిలేషన్ చట్టము, 1996 (ఇప్పటి వరకు సవరించబడినట్లుగా) నిబంధనల క్రింద శాసించబడతాయి.

27.11 ఆఫర్ లో పాల్గొనడం అనేది ఐచ్ఛికం మరియు అది కార్డ్‌మెంబర్ యొక్క స్వంత విచక్షణపై ఆధారపడి ఉంటుంది

27.12 ఆఫర్‌కు సంబంధించిన అన్ని విషయాలలోనూ ఆర్‌బిఎల్ బ్యాంక్ నిర్ణయం అంతిమమైనది మరియు అన్ని విధాలుగా అందుకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

27.13 ఆఫర్, ఈ షరతులు మరియు నిబంధనలు లేదా దానిలోని ఏదైనా భాగము, వర్తించే చట్టం ప్రకారం నిషేధించబడిన లేదా పరిమితం చేయబడిన సందర్భంలో, ఆఫర్ మరియు/లేదా షరతులు మరియు నిబంధనలు (ఆయా ఉదంతమును బట్టి) చట్టముతో సమ్మతి వహింపుకు అవసరమైన మేరకు సవరించబడతాయి.

27.14 ఆఫర్ యొక్క షరతులు మరియు నిబంధనలు అదనంగా ఉంటాయి మరియు కార్డును శాసించే నియంత్రించే కార్డ్‌మెంబర్ షరతులు మరియు నిబంధనలకు ప్రత్యామ్నాయం కాదు/కించపరచేవి కాదు. 26.14 ఏదైనా చట్టము లేదా నిబంధనల క్రింద చట్టవిరుద్ధమైన, నిషేధించబడిన లేదా అమలు చేయలేని ఏదైనా షరతు మరియు నిబంధన, మిగిలిన షరతులు మరియు నిబంధనలను చెల్లుబాటులోనే ఉంచుతూ అట్టి చట్టవిరుద్ధమైన, శూన్యత గల, నిషేధిత లేదా అమలు చేయజాలని విస్తృతి మేరకు అసమర్ధంగా ఉంటుంది.

## 28. బ్యాంకర్ యొక్క అప్పును తీర్చి వేసే హక్కు

28.1 ఈ ఒప్పందంలో ఇవ్వబడిన విధంగా, ఏ కారణం చేతనైనా ఏదేమైనా, కార్డ్‌మెంబర్ క్రెడిట్ కార్డు బకాయిలను తీర్చడం ఆలస్యం చేసినా లేదా పరిష్కరణ చేయలేకపోయిన సందర్భములో, ఎప్పటికప్పుడు బ్యాంకు ఆధీనంలో ఉన్న ఏదైనా స్థిరాస్తి లేదా ఆస్తులను అమ్మివేసి అటువంటి బాకీని తీర్చుకోవడానికి మరియు కార్డ్‌మెంబర్ వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా మా వద్ద కలిగి ఉండే సేవింగ్స్ ఖాతా(లు), కరెంట్ అకౌంట్(లు), మరియు అవధి డిపాజిట్ ఖాతా(లు)తో సహా వాటికే పరిమితం కాకుండా, లేదా కార్డ్‌మెంబర్‌కి మేము ఏ హోదాలోనైనా ఏ ఖాతాపైన అయినా సరే చెల్లించాల్సిన మొత్తమును సర్దుబాటు చేసుకోవడానికి కార్డ్‌మెంబర్ బ్యాంకుకు స్పష్టంగా మరియు బేషరతుగా అధికారం ఇస్తున్నారు. చట్టం ప్రకారం బ్యాంక్ ఆధీనంలో ఉన్న వారి ఆస్తులన్నింటిపై బ్యాంక్ తాత్కాలిక హక్కును కలిగి ఉంటుంది.

## 29. మాఫీ/ అంగీకారము

29.1 ఈ ఒప్పందపత్రము క్రింద, లేదా ఏదైనా ఇతర ఒప్పందము లేదా పత్రము క్రింద ఏదైనా హక్కు, అధికారము లేదా పరిష్కార ప్రక్రియను చెలాయించడంలో బ్యాంకుచే ఎటువంటి ఆలస్యము లేదా మినహాయింపు జరగడం అనేది బ్యాంకుకు ఉన్న అట్టి హక్కు, అధికారం లేదా పరిష్కార ప్రక్రియను కుంటుపరచదు లేదా పక్షపాతం ఏర్పరచదు లేదా దాని యొక్క మాఫీ/సహనముగా లేదా అట్టి వైఫల్యము లేదా ఏదైనా అంగీకారమును తెలిపినట్లుగా భావించబడజాలదు, లేదా ఏదైనా వైఫల్యానికి సంబంధించి బ్యాంకు యొక్క అట్టి నిష్క్రియత్వం బ్యాంకుకు ఉన్న అట్టి హక్కు, గౌరవం, అధికారం లేదా పరిష్కార ప్రక్రియను కుంటుపరచదు లేదా పక్షపాతం ఏర్పరచదు.

## 30. ఆర్బిట్రేషన్

30.1 ఈ ఒప్పందం నుండి ఉత్పన్నమయ్యే లేదా దానికి సంబంధించిన ఏదైనా వివాదం, వివక్ష లేదా దావా లేదా దానికి చెందిన ఉల్లంఘన, రద్దు లేదా చెల్లుబాటు వివాదము, కాలానుగుణంగా సవరించబడే ఆర్బిట్రేషన్ మరియు కన్సిలేషన్ చట్టం, 1996 యొక్క నిబంధనల క్రింద మధ్యవర్తిత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు యొక్క హోదా పొందిన అధికారిచే నియమించబడిన ఏకైక ఆర్బిట్రేటర్‌కు పంపించడం ద్వారా పరిష్కరించబడుతుంది. మధ్యవర్తిత్వ/రాజీ వ్యవహారాల స్థానము ఢిల్లీ, ఇండియా అయి ఉంటుంది. ఆర్బిట్రేషన్ వ్యవహారాల ఉత్తర్వులు ఇంగ్లీష్ భాషలో ఉంటాయి.

## 31. పని పరిధి మరియు శాసించు చట్టాలు

31.1 ఈ కార్డ్‌మెంబర్ ఒప్పందానికి సంబంధించి ఉత్పన్నమయ్యే మరియు/ లేదా దానికి సంబంధించిన వివాదాలు అన్నీ భారతదేశంలో ఢిల్లీలోని సమర్ధ న్యాయస్థానాల ప్రత్యేక అధికార పరిధికి లోబడి ఉంటాయి. అయినప్పటికీ, ఇది ఏదైనా ఇతర సమర్ధ అధికార పరిధిలోని న్యాయస్థానంలో దాఖలు చేయడానికి/ఉత్తర్వులను తీసుకోవడానికి ఆర్‌బిఎల్ బ్యాంకుకు గల హక్కులను పరిమితం చేయదు.

31.2 ఈ ఒప్పందము భారతదేశం యొక్క చట్టాలచే శాసించబడుతుంది.

## 32. నివాసితులు-కాని వారి క్రెడిట్ కార్డ్ చెల్లింపులు

32.1 ఒకవేళ కార్డ్ మెంబర్ గనక ప్రవాస భారతీయుడి (ఎన్ఆర్ఐ) స్థితిని కలిగి ఉంటే, అప్పుడు అతని/ఆమె యొక్క క్రెడిట్ కార్డ్ ఖాతాకు చేయబడే చెల్లింపు (లు) అన్నీ అతని/ఆమె యొక్క నాన్-రెసిడెంట్ బ్యాంకింగ్ ఖాతా నుండి ఉండేలా అతడు/ఆమె చూసుకోవాల్సి ఉంటుంది.

32.2 ఉద్యోగం కోసం లేదా వలస కోసం విదేశాలకు వెళ్లే ఒక నివాసిత కార్డ్‌మెంబర్ తన నివాస స్థితిలో మార్పును తప్పనిసరిగా బ్యాంకుకు తెలియజేయాలి మరియు అతని క్రెడిట్ కార్డును మూసివేయడానికి దరఖాస్తు చేసుకోవాలి. నివాస స్థితి మారిన తర్వాత కార్డ్‌మెంబర్ క్రెడిట్ కార్డు బకాయిల కోసం ఏదైనా చెల్లింపు చేయాల్సిన అవసరం ఉంటే, అతని కార్డుపై చెల్లించాల్సి ఉన్న అన్ని చెల్లింపులను ఇన్వార్డ్ రెమిటెన్స్ లలో/ అతని నాన్ రెసిడెంట్ బ్యాంక్ ఖాతా (NRE/NRO/FCNR ఖాతా)లో చేయాల్సి ఉంటుంది. అటువంటి చెల్లింపులను భారతీయ రిజర్వు బ్యాంకుచే ఎప్పటికప్పుడు ప్రకటించబడే విధంగా అప్పటికి అమలులో ఉన్న మారకపు రేటుతో సమానమైన భారతీయ రూపాయికి మార్చడానికి కార్డ్‌మెంబర్ అంగీకరిస్తారు మరియు ఇందుమూలంగా బ్యాంకుకు అధికారం ఇస్తారు. అతని/ఆమె నివాస స్థితిలో జరిగిన మార్పు గురించి బ్యాంకుకు తెలియజేయడం కార్డ్‌మెంబర్ యొక్క బాధ్యత అయి ఉంటుంది.

32.3 నగదు, చెక్కు మరియు నిధుల-బదిలీల ద్వారా కార్డ్‌మెంబర్ యొక్క సేవింగ్స్ ఖాతా లేదా ఏదైనా ఇతర ఎన్ఆర్ఐ-యేతర బ్యాంకింగ్ ఖాతాల నుండి కార్డ్‌మెంబర్ ఎటువంటి ప్రత్యామ్నాయ చెల్లింపులు చేయరని నాన్-రెసిడెంట్ కార్డ్‌మెంబర్ అంగీకరిస్తున్నారు మరియు నిర్ధారిస్తున్నారు. పైన పేర్కొనబడిన అవసరాలతో సమ్మతి వహింపుకు కస్టమర్ గనక విఫలమైతే, ఆ ప్రభావానికి గాను, ఎటువంటి నోటీసు లేకుండా, కార్డును వెంటనే బ్లాక్ చేయడానికి లేదా మూసివేయడానికి బ్యాంకుకు పూర్తి హక్కు ఉంటుంది.

32.4 ప్రస్తుతం అమలులో ఉన్న భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం, అంతర్జాతీయ క్రెడిట్ కార్డులపై అంతర్జాతీయ ఛార్జీల పరిష్కరణ కోసం ప్రవాస వ్యక్తుల ఖాతా నుండి డెబిట్ చేయడం, NRO ఖాతా బ్యాలెన్స్‌లను స్వదేశానికి పంపడం ఈ క్రింది పరిమితులకు లోబడి ఉంటుందని దయచేసి గమనించండి: ఒక ప్రవాస భారతీయుడు (ఎన్ఆర్ఐ) లేదా భారతీయ సంతతికి చెందిన వ్యక్తి (పిఐఒ) తన ప్రవాస (సాధారణ) రూపాయి (ఎన్ఆర్ఓ) ఖాతాలో ఉన్న బ్యాలెన్సుల నుండి అన్ని మంచి ప్రయోజనాల కోసం, ఏవైనా ఉంటే, భారతదేశంలో వర్తించే పన్నుల చెల్లింపుకు లోబడి ఒక ఆర్థిక సంవత్సరానికి ఒక మిలియన్ యుఎస్ డాలర్ల వరకు మొత్తాన్ని చెల్లించవచ్చు.

32.5 ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డుని కలిగి ఉన్న విదేశీ పౌరులు లేదా ప్రవాసులు భారతదేశంలో ఉండటానికి చెల్లుబాటు అయ్యే వీసాను (కనీసం ఆరు (6) నెలల చెల్లుబాటుతో) బ్యాంకుకు అందించబడేలా నిర్ధారిస్తారు. చెల్లుబాటు అయ్యే వీసా లేని పక్షంలో, క్రెడిట్ కార్డును వెంటనే బ్లాక్ చేయడానికి/రద్దు చేయడానికి బ్యాంక్ హక్కును కలిగి ఉంటుంది.

## 33. సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు షరతులు

33.1 "సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు" అనగా, ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఆర్‌బిఎల్ బ్యాంక్ తో కార్డుదారుచే నిర్వహించబడే ఫిక్స్‌డ్ డిపాజిట్ పైన కార్డుదారుకు జారీ చేయబడిన ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డు అని అర్థం.

33.2 సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డును పొందడానికి అర్హత పొందేందుకు, కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్‌లో లేదా బ్యాంక్ అంతర్గత విధానాలు సూచించిన విధంగా కనీసం రూ. 1,00,000/-మొత్తం ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉంచాలి/నిర్వహించాల్సిన అవసరం ఉంటుంది

33.3 సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డుపై క్రెడిట్ పరిమితి ఫిక్సెడ్ డిపాజిట్ మొత్తంలో తొంబై శాతం (90%) వరకు ఉంటుంది. సదరు క్రెడిట్ పరిమితి కాలానుగుణంగా ఎప్పటికప్పుడు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క స్వంత విచక్షణ మేరకు మార్పుకు లోబడి ఉండవచ్చు మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ తగినదిగా భావించే రూపం మరియు పద్ధతి ద్వారా అది కార్డుదారుకు తెలియజేయబడుతుంది.

33.4 కార్డుదారు నిర్దేశించిన తీరులో మరియు ఎప్పటికప్పుడు ఆర్‌బిఎల్ బ్యాంక్ చే పేర్కొనబడిన విధంగా సంబంధిత పత్రాలను వ్రాసుకున్న మీదట ఫిక్సెడ్ డిపాజిట్లను ఉంచవలసి ఉంటుంది. కార్డుదారు ఒక ఆర్‌బిఎల్ బ్యాంక్ బ్రాంచ్‌లో మాత్రమే ఫిక్సెడ్ డిపాజిట్ ఉంచవలసి ఉంటుంది లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎప్పటికప్పుడు తన స్వంత విచక్షణ మేరకు నిర్ణయించి, తెలియజేయబడినట్టి ఇతర ప్రత్యామ్నాయ మార్గములో చేయాలి.

33.5 అలా తెరవబడిన ఫిక్సెడ్ డిపాజిట్లు ఆటో నవీకరణ రూపములో మాత్రమే తెరవబడతాయి. కార్డుదారు/ఆర్‌బిఎల్ బ్యాంక్ చే కార్డు రద్దు చేయబడిన సందర్భంలో, సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డుకు లింక్ చేయబడిన ఫిక్సెడ్ డిపాజిట్, ఫిక్సెడ్ డిపాజిట్ ఉంచే సమయంలో కార్డుదారుచే ఉంచబడిన సూచనలకు అనుగుణంగానే కొనసాగుతుంది.

33.6 సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు జారీ చేయబడిన మీదట, సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు రద్దు చేయబడే వరకూ లేదా ఫిక్సెడ్ డిపాజిట్ యొక్క మెచ్యూరిటీ వరకు, ఆయా ఉదంతమును బట్టి కార్డుదారు సంపాదించుకున్న వడ్డీతో సహా, కార్డుదారు ఉంచిన ఫిక్సెడ్ డిపాజిట్ యొక్క సంపూర్ణ మొత్తముపై ఆర్‌బిఎల్ బ్యాంక్ తాత్కాలిక హక్కును కలిగి ఉంటుంది.

33.7 దరఖాస్తుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్‌లో ఇప్పటికే ఫిక్సెడ్ డిపాజిట్ కలిగి ఉన్నట్లయితే, ఆ ఫిక్సెడ్ డిపాజిట్ కార్డుదారు యొక్క సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు ఖాతాకు లింక్ చేయబడుతుంది మరియు ఫిక్సెడ్ డిపాజిట్ తక్షణమే అమలులోకి వచ్చేలా ఆటో-నవీకరణ రూపం లోనికి మార్పిడి చేయబడుతుంది. ఫిక్సెడ్ డిపాజిట్ యొక్క ఆటో-నవీకరణ సమయంలో వర్తించబడే వర్తమాన వడ్డీ రేటు సదరు ఫిక్సెడ్ డిపాజిట్ మొత్తము పైన వర్తిస్తుంది.

33.8 సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డుకు లింక్ చేయబడిన ఫిక్సెడ్ డిపాజిట్ నుండి కార్డుదారు/లు ఏ పాక్షిక ఉపసంహరణలను చేసుకోగలిగి ఉండరు.

33.9 HUFలు, భాగస్వామ్య సంస్థలు, మైనర్లు తెరిచిన /ఉంచిన ఫిక్సెడ్ డిపాజిట్లు లేదా దరఖాస్తుదారు/లచే ఉమ్మడిగా తెరవబడినవి సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డుకు అర్హత కలిగి ఉండవు. కేవలం ఒకే ఒక్క వ్యక్తి పేరు మీద ఉన్న ఫిక్సెడ్ డిపాజిట్లు మాత్రమే సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డుకు అర్హత కలిగి ఉంటాయి.

33.10 ఫిక్సెడ్ డిపాజిట్ సదుపాయానికి నామినేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

33.11 ఫిక్సెడ్ డిపాజిట్ లేదా సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు నిలిపివేత /ఉపసంహరణ/ రద్దు జరిగిన సందర్భములో, లేదా కార్డుదారు సురక్షిత క్రెడిట్ కార్డ్‌పై బకాయి పడి ఉన్న మొత్తాన్ని గడువు తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించడంలో విఫలమైతే లేదా సురక్షిత క్రెడిట్‌పై బకాయి ఉన్న మొత్తం ఏ సమయంలోనైనా ఫిక్సెడ్ డిపాజిట్ మొత్తంలో 95% కంటె ఎక్కువగా మించిపోతే, నిబంధనల ప్రకారం ఆర్‌బిఎల్ బ్యాంక్ విధించిన ఏదైనా రుసుములు, ఛార్జీలు లేదా ఏదైనా ఇతర మొత్తంతో సహా కార్డును, కూడగట్టుకున్న వడ్డీతో సహా ఫిక్సెడ్ డిపాజిట్ మొత్తాన్ని లిక్విడేట్ చేసుకునే హక్కును ఆర్‌బిఎల్ బ్యాంక్ కలిగి ఉంటుంది మరియు సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు క్రింద ఆర్‌బిఎల్ బ్యాంక్ కి చెల్లించాల్సిన బకాయి మొత్తముపై వచ్చిన వడ్డీ మరియు అటువంటి మొత్తాన్ని తీసివేసుకుంటుంది. పైన చెప్పబడిన తగ్గింపు తర్వాత ఏదైనా నిల్వ మొత్తం మిగిలి ఉంటే, అది కార్డుదారుకు తిరిగి చెల్లించబడుతుంది.

33.12 ఫిక్సెడ్ డిపాజిట్ పైన తాత్కాలిక హక్కు మార్క్ చేయబడిన తర్వాత సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు యాక్టివేట్ చేయబడుతుంది.

33.13 ఏ సమయంలోనైనా సరే, కార్డుదారుకు కేవలం ఒకే ఒక్క సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డు మాత్రమే జారీ చేయబడుతుంది.

## 34. వార్షిక రుసుముల వెనక్కి మళ్ళింపులు

34.1 మొదటి బిల్లు ఉత్పన్నం చేయబడిన తేదీ నుండి 12 నెలలుగా పరిగణించబడే సంవత్సరం నిర్వచించబడింది.

34.2 మర్చంట్ వ్యవస్థాపనచే సమర్పించబడిన లావాదేవీ తేదీ ఆధారంగా చేసినట్టి ఖర్చులు లెక్కించబడతాయి.

34.3 మర్చంట్ వ్యవస్థాపన గనక లావాదేవీ జరిగినప్పటి వాస్తవ తేదీకి భిన్నంగా లావాదేవీ తేదీని సమర్పించినట్లయితే, అందుకు ఆర్‌బిఎల్ బ్యాంక్ బాధ్యత వహించదు.

34.4 అర్హత పొందే కొనుగోలు విలువ క్రెడిట్ కార్డ్ పైన ఋణానికి, ఈఎంఐ ని డయల్ చేయడం, బ్యాలెన్స్ మార్పిడి మరియు బ్యాలెన్స్ బదిలీ కార్యక్రమాలు, నగదు ఉపసంహరణలు, ఫీజులు, ఛార్జీలు మరియు సేవా పన్నుకు సంబంధించిన అన్ని ఈఎంఐ లను మినహాయిస్తుంది.

34.5 అర్హత పొందే కొనుగోలు విలువను లెక్కించడం కోసం ఏదైనా వివాదాస్పద లావాదేవీ పరిగణించబడదు. అర్హత పొందే కొనుగోలు విలువను లెక్కించడంలో మర్చంట్ రీఫండ్‌లు ప్రతికూలమైన సర్దుబాటుగా పరిగణించబడతాయి.

**తృతీయ పక్ష ఆఫర్ల కొరకు అస్వీకార ప్రకటన:**

భాగస్వామితో సహా తృతీయ పక్షాలచే అందజేయబడే ఆఫర్/ ఉత్పత్తులు/ సేవలకు సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంక్ గ్యారంటీ ఇవ్వడం కానీ లేదా ఎటువంటి విజ్ఞప్తి చేయడం కానీ చేయడం లేదు. ఒక తృతీయ పక్ష వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేసిన ఉత్పత్తులు మరియు సేవలకు సంబంధించిన ఏవైనా ప్రశ్నలు, ఫిర్యాదులు, సమస్యలు మరియు/లేదా ఫీడ్‌బ్యాక్ కోసం, కార్డ్‌మెంబర్ నేరుగా తృతీయ పక్షాలతో మాత్రమే వ్యవహరిస్తారు. ప్రయోజనాలు/ సేవలు ఇతర వేదికల మీద కూడా లభించవచ్చు. అటువంటి ప్రయోజనాలు/ సేవలను పొందడానికి కస్టమర్ యొక్క భాగస్వామ్యం సంపూర్ణంగా స్వచ్ఛందము.

**ఉత్పాదన ప్రయోజనాలు**

ప్రోడక్ట్ నిర్దిష్టమైన ప్రయోజనాలు మరియు సంబంధిత షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి క్రెడిట్ కార్డ్స్ విభాగం క్రింద www.rblbank.com ని సందర్శించండి.

**ప్రోడక్ట్ నిర్దిష్టమైన షరతులు మరియు నిబంధనలు:**

ప్రోడక్ట్ నిర్దిష్టమైన షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి ఈ దిగువ కనబరచిన లింక్ లను సందర్శించండి.

| కార్డు | ప్రోడక్ట్-నిర్దిష్టమైన షరతులు మరియు నిబంధనల లింక్ |
|---|---|
| ఐకాన్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| వరల్డ్ సఫారీ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| ప్లాటినం మాక్సిమా | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| ప్లాటినం మాక్సిమా ప్లస్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| పాప్‌కారన్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| సినిమాలు మరియు మరెన్నో | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| ప్లాటినం డిలైట్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| టైటానియం డిలైట్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| కుకీస్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| నెలసరి విందులు | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| పైసాబజార్ డ్యుయెట్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| పైసాబజార్ డ్యుయెట్ ప్లస్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| ప్లే | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| షాప్‌రైట్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| మనీట్యాప్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| వికార్డ్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| సేవ్‌మ్యాక్స్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| సేవ్‌మ్యాక్స్ ప్రో | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| మనీట్యాప్ బ్లాక | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| లేజీపే | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| ఐగ్లోబ్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| పార్క్+ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| రింగ్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| DMI ఫైనాన్స్ | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |
| ఇన్‌సిగ్నియా | షరతులు మరియు నిబంధనలను చూడడానికి ఇక్కడ క్లిక్ చేయండి |

CC/CMA/04/03/2024

www.rblbank.com


**ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్**

కార్డ్ ఆపరేటింగ్ కేంద్రము: యూనిట్ నం 306-11, 3 వ ఫ్లోర్, JMD మెగాపోలిస్, సోహ్నా రోడ్, సెక్టార్ 48, గుర్‌గాంవ్, హర్యానా. రిజిస్టర్డు ఆఫీసు: 1 వ లేన్, షాహుపురి, కొల్హాపూర్ - 416 001, ఇండియా సిఐఎన్: L65191PN1943PLC007308